




# అక్షరకలం

epaper. aksharakalam. com
aksharakalam@gmail.com
తెలుగు దినపత్రిక




సంపుటి : 19 సంచిక : 141 | 14-08-2026 శుక్రవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00



ఢిల్లీ పేలుళ్ల వెనుక అల్‌ఖైదా

## అనుబంధ సంస్థ

ఢిల్లీ పేలుళ్ల వెనుక అల్‌ఖైదా అనుబంధ ఉగ్రవాద సంస్థ అల్‌ఖైదా ఇన్ ఇండియన్ సబ్‌కాంటినెంట్ కుట్ర ఉందని ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడించినట్లు సమాచారం. 2025 నవంబర్‌లో ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడు ఘటనపై దర్యాప్తు నేపథ్యంలో ఈ అంశాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అల్‌ఖైదా ప్రాంతీయ కార్యకలాపాలను విస్తరిస్తున్న ఉగ్రవాద సంస్థగా నివేదిక పేర్కొన్నట్లు తెలుస్తోంది.

వివరాలు 2లో..



లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్‌కు

## పాక్ అండ

పాక్‌వైపు కన్నెత్తితో భారత్ సర్వనాశనం తప్పదు

అవామీ ముస్లిం లీగ్ నాయకుడు షేక్ రషీద్ అహ్మద్ ప్రేలాపన

పంద్రాగస్టు వేడుకలను రెండు రోజుల్లో భారత్ జరుపుకోనుంది. అలాంటి వేళ.. నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కర్ ఎ తైబా చీఫ్‌పై పాకిస్థాన్ మాజీ మంత్రి, అవామీ ముస్లిం లీగ్ నాయకుడు షేక్ రషీద్ అహ్మద్ ప్రశంసల వర్షం కురిపించారు. అలాగే భారత్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. లష్కర్ ఎ తైబా చీఫ్ హాఫీజ్ సయీద్‌కు తాను సేవకుడిని ఆయన ప్రకటించారు. హాఫీజ్ సయాద్ వెంట పాకిస్థాన్‌తోపాటు తాము ఉన్నామని ఈ సందర్భంగా ప్రకటించారు.



2

వేలం వెర్రిగా

## భూముల అమ్మకం

ప్రభుత్వ భూముల జాడలేకుండా మాయం

రాయదుర్గం భూ వేలాన్ని వెంటనే ఆపాలి

సిఎం రేవంత్‌కు హరీష్ రావు లేఖ

# మైనారిటీ రిజర్వేషన్లకు మోదీ, అమిత్ షా వ్యతిరేకం



2

- రద్దు కోసం అత్యున్నత న్యాయస్థానాల వరకూ వెళ్లారు
- అయినా చిత్తశుద్ధితో కాంగ్రెస్ అమలు చేసింది
- హిందూ, ముస్లింలను రెండుకళ్లలా చూస్తోంది
- కాంగ్రెస్ అంటేనే సెక్యులర్ పార్టీ
- బీఆర్ఎస్ ప్రభుత్వంపైనా విమర్శలు
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి






2

టెస్సరాక్ట్ సంస్థకు

## భూకేటాయింపులపై రాజకీయం

భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మండిపాటు

టెస్సరాక్ట్ సంస్థకు కేటాయించిన భూములపై బీఆర్ఎస్ రాజకీయం చేస్తోందని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ ఎంపీలతో కలిసి ఆయన మాట్లాడారు. 'ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్‌లో బీఆర్ఎస్ హయాంలో 54 కంపెనీలకు భూ కేటాయింపులు జరిగాయి. వారి హయాంలో ఎకరాకు రూ.30లక్షల నుంచి రూ.80లక్షల చొప్పున ఇచ్చారు.

బిసి మహిళలకు

## స్వయం ఉపాధి

ఉచిత కుట్టుమిషన్లు ప్రారంభించిన మంత్రి పొన్నం



బీసీ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలనలో బీసీ మహిళల స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారతకు పెద్దపీట వేస్తున్నామని పొన్నం చెప్పారు.

బీసీ మహిళలకు 100 శాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టుమిషన్లు అందిస్తామని.. వారిని కేవలం లబ్దిదారులుగా కాకుండా స్వయం ఉపాధి పొందే మహిళా పారిశ్రామిక వేత్తలుగా తీర్చదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

వార్త 2లో

తెలంగాణను దోచుకోవడంలో

## బిఆర్ఎస్‌తో పోటీ

కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ ఎంపి రఘునందన్ రావు

యూనిటీమాల్ ఒప్పందాలపై విచారణ జరగాలని డిమాండ్



2

తెలంగాణలో ప్రజల సొమ్ము దోచుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ పడుతున్నాయని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్ల అవినీతిని మించి కాంగ్రెస్ దోచుకోవాలని చూస్తోందని విమర్శించారు. ఈ రెండు పార్టీలు ఒకే నాణెళినికి ఇరువైపులా ఉన్నటువంటివని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా యూనిటీ మాల్ పేరుతో జరిగిన ఒప్పందంపై సమగ్ర విచారణ జరపాలని ఎంపీ డిమాండ్ చేశారు.

2


అభివృద్ధి కోసమే

## కాంగ్రెస్‌కు మద్దతు

ప్రభుత్వ మద్దతు లేకుంటే పనులు జరగవు

మాజీ స్పీకర్ పోచారం మరోమారు హాట్ కామెంట్స్





2

## పిల్లల ఆరోగ్యంపై ఆటలొద్దు

## జగన్ హయాంలో నీటి దోపిడీని పట్టించుకోని కెసిఆర్

ఆనాడు బిఆర్ఎస్ నేతలు ఎందుకు ప్రశ్నించలేదు

తెలంగాణ ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్,

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో అదనపు నీటిని ఏపీ తరలిస్తుంటే బీఆర్ఎస్ నేతలు అప్పుడు ఎందుకు ప్రశ్నించలేదని తెలంగాణ ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు. స్వలాభం కోసం, ఎంపీ సీట్ల కోసం తెలంగాణ నీటిని, ప్రజలను ఏపీకి కేసీఆర్ తాకట్టు పెట్టారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాశ్వతంగా తెలంగాణకు కేసీఆర్ నష్టం చేశారని ఆగ్రహించారు. గురువారం సీఎల్పీ మీడియా పాయింట్‌లో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ ఢిల్లీలో గద్దె ఎక్కడానికి చేసిన ప్రయత్నాలు అన్ని ఇన్ని కావని ప్రస్తావించారు. కేసీఆర్ రాయలసీమను రతనాల సీమ చేస్తాననే విషయాన్ని బీఆర్ఎస్ నేత జగదీశ్వర్ రెడ్డి మర్చిపోయినట్లుగా ఉన్నారని విమర్శించారు. జగదీశ్వర్ రెడ్డి రాజకీయాల కోసం రైతులను ఏమార్చే ప్రయత్నం చేస్తున్నారని శ్రీనివాస్ రెడ్డి దుయ్యబట్టారు. బీఆర్ఎస్ నేతలు ఎన్ని కుట్రలు చేసిన, ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్వర్ రెడ్డి రోజుకో కొత్త డ్రామాకు తెరదీస్తున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలో ఏపీకి అదనంగా తరలిం చుకొని పోయిన నీటి గురించి వైసీపీ నేతలే ప్రెస్‌మీట్లు పెట్టి మరి చెబుతున్నారని అన్నారు.

# బిసి మహిళలకు స్వయం ఉపాధి





## ఉచిత కుట్టుమిషన్లు ప్రారంభించిన మంత్రి పొన్నం

హైదరాబాద్, , అక్షరకలం ప్రతినిధి

బీసీ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలనలో బీసీ మహిళల స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారతకు పెద్దపీట వేస్తున్నామని పొన్నం చెప్పారు. బీసీ మహిళలకు 100 శాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టుమిషన్లు అందిస్తామని.. వారిని కేవలం లబ్ధిదారులుగా కాకుండా స్వయం ఉపాధి పొందే మహిళా పారిశ్రామిక వేత్తలుగా తీర్చదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. రాష్ట్రంలోని 119 శాసనసభ నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 1,000 చొప్పున మొత్తం 1,19,000 కుట్టు మిషన్లను పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఒక్కో దాని విలువ రూ.12,000 కాగా, లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా 100 శాతం సబ్సిడీపై అందజేస్తామని చెప్పారు. ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 15 వరకు అర్హులైన బీసీ మహిళల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు మంత్రి వెల్లడించారు.

## ఢిల్లీ పేలుళ్ల వెనుక అల్‌ఖైదా అనుబంధ సంస్థ

### ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడి

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

ఢిల్లీ పేలుళ్ల వెనుక అల్‌ఖైదా అనుబంధ ఉగ్రవాద సంస్థ అల్‌ఖైదా ఇన్ ఇండియన్ సబ్‌కాంటినెంట్ కుట్ర ఉందని ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడించినట్లు సమాచారం. 2025 నవంబర్‌లో ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడు ఘటనపై దర్యాప్తు నేపథ్యంలో ఈ అంశాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఆల్‌ఖైదా ప్రాంతీయ కార్యకలాపాలను విస్తరిస్తున్న ఉగ్రవాద సంస్థగా నివేదిక పేర్కొన్నట్లు తెలుస్తోంది. తాలిబన్ల నుంచి మద్దతు, ఆశ్రయం లభిస్తున్నట్లు ఐక్యరాజ్య సమితి నివేదికలో ప్రస్తావించినట్లు సమాచారం. దీంతో పలు ప్రాంతాల్లో అల్‌ఖైదా నెట్‌వర్క్ మరోసారి బలపడుతున్నదనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా భారత్ సహా ఆయా దేశాల్లో ఉగ్రవాద కార్యకలాపాలకు అల్‌ఖైదా ముప్పుగా మారే అవకాశం ఉందని భద్రతా వర్గాలు భావిస్తున్నాయి. 2025 నవంబర్‌లో ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడు ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించిన కుట్ర, ఉగ్రవాద నెట్‌వర్క్‌పై దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో ఐక్యరాజ్య సమితి నివేదికలోని అంశాలు కీలకంగా మారాయి. అల్‌ఖైదా తన కార్యకలాపాలను విస్తరించేందుకు ప్రాంతీయ నెట్‌వర్క్‌లను ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తోందని నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. తాలిబన్ల మద్దతుతో పలు ప్రాంతాల్లో సురక్షిత స్థావరాలు లభిస్తున్నాయనే ఆరోపణలు కూడా ఈ నివేదికతో మరోసారి చర్చకు వచ్చాయి. ఉగ్రవాద సంస్థల కదలికలను నిశితంగా పర్యవేక్షించాల్సిన అవసరాన్ని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. ఢిల్లీ పేలుళ్ల కేసులో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే కొద్దీ ఈ అంతర్జాతీయ ఉగ్రవాద నెట్‌వర్క్‌పై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## లష్కరే చీఫ్ హఫీజ్ సయీద్‌కు పాక్ అండ

### పాక్‌వైపు కన్నెత్తితో భారత్ సర్వనాశనం తప్పదు

### అవామీ ముస్లిం లీగ్ నాయకుడు షేక్ రషీద్ అహ్మద్ ప్రేలాపన

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

పంద్రాగస్టు వేడుకలను రెండు రోజుల్లో భారత్ జరుపుకోనుంది. అలాంటి వేళ.. నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కర్ ఎ తైబా చీఫ్‌పై పాకిస్థాన్ మాజీ మంత్రి, అవామీ ముస్లిం లీగ్ నాయకుడు షేక్ రషీద్ అహ్మద్ ప్రశంసల వర్షం కురిపించారు. అలాగే భారత్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. లష్కర్ ఎ తైబా చీఫ్ హఫీజ్ సయీద్‌కు తాను సేవకుడిని ఆయన ప్రకటించారు. హఫీజ్ సయీద్ వెంట పాకిస్థాన్‌తోపాటు తాము ఉన్నామని ఈ సందర్భంగా ప్రకటించారు. పాకిస్థాన్ వైపు కనీసం కన్నెత్తి చూస్తే భారత్‌ను అల్లా నాశనం చేస్తారని హెచ్చరించారు. ఆ దేశంలో పక్షుల కిలకిలారావాలు వినపడవని అన్నారు. దేవాలయాల్లో గుడి గంటలు కూడా మోగవని తీవ్ర స్వరంతో పాక్ మాజీ మంత్రి పేర్కొన్నారు. భారత్‌లో పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా ఏం జరగదని ఆయన అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్నప్పుడు తన ఫోన్‌లో హఫీజ్ సయీద్ ఫోన్ నెంబర్‌ను అధికారులు గుర్తించారని చెప్పారు. దీంతో ఆ దేశం నుంచి తనను బహిష్కరించారని ఈ సందర్భంగా పాక్ మాజీ మంత్రి షేక్ రషీద్ అహ్మద్ గుర్తు చేసుకున్నారు. బహిరంగ సభలో షేక్ రషీద్ చేసిన ఈ వ్యాఖ్యల వీడియో వైరల్ అవుతోంది. లష్కర్ ఎ తైబా సీనియర్ కమాండర్, పాకిస్థాన్ మార్కజీ ముస్లిం లీగ్ అధ్యక్షుడు ఖలీద్ మసూద్ సంధుతోపాటు ఆ సంస్థ కేంద్ర సలహా కమిటీ సభ్యుడు ఖారీ మొహమ్మద్ యాకూబ్ షేక్ సమక్షంలో పాక్ మాజీ మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు షేక్ రషీద్ అహ్మద్ ముఖ్య అనుచరుడిగా ఉన్నారు. 2020 నుంచి 2022 వరకు ఇమ్రాన్ క్యాబినెట్‌లో దేశ అంతర్గత వ్యవహారాల శాఖ మంత్రిగా పని చేశారు. అవామీ ముస్లిం లీగ్‌ను షేక్ రషీద్ స్థాపించారు.

## వేలం వెర్రిగా భూముల అమ్మకం


### ప్రభుత్వ భూముల జాడలేకుండా మాయం

### రాయదుర్గం భూ వేలాన్ని వెంటనే ఆపాలి

### సిఎం రేవంత్‌కు హరీష్ రావు లేఖ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

రాష్ట్రంలో ఎక్కడ పడితే అక్కడ భూముల అమ్మకాలు చేస్తున్నారంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. భూముల అమ్మకాలపై ప్రశ్నలు సంధిస్తూ సీఎంకు హరీశ్ లేఖ రాశారు. 'ఎక్కడ ప్రభుత్వ భూములు కనిపిస్తే అక్కడ అమ్మకాలేనా? నాడు ప్రభుత్వ భూములు పెద్దలు ఇచ్చిన జాతి సంపద అని ఉపన్యాసాలు దంచిన నువ్వు.. నేడు ఎక్కడ భూములు కనిపిస్తే అక్కడ వేలం వేస్తూ, ప్రజల ఆస్తులను అమ్మకానికి పెడుతున్నావు' అంటూ ఫైర్ అయ్యారు. కంచ గచ్చిబౌలి, లగచర్ల, మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ నేడు రాయదుర్గ్ ఇలా ఎక్కడిక్కడ భూములు అమ్మే కుట్రలు చేస్తుండటం సిగ్గుచేటని మాజీ మంత్రి మండిపడ్డారు. రాయదుర్గ్ పన్మక్త గ్రామంలోని సర్వే నం.83/1లో 10.63 ఎకరాల హెరిటేజ్ భూమిని ఆగస్టు 17, 21 తేదీల్లో వేలం వేయడానికి సిద్ధం కావడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 2020లో ఇదే భూములపై రక్షణ కోరుతూ రేవంత్ కోర్టు మెట్లు ఎక్కారని గుర్తుచేశారు. ప్రతిపక్షంలో ఒక మాట.. అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాటనా అని ప్రశ్నించారు. హెరిటేజ్ భూములను కాపాడాల్సిన ప్రభుత్వం.. వాటినే వేలం వేసి అమ్మేందుకు ఎందుకు తొందరపడుతోందని నిలదీశారు. ఇదే సర్వే నంబర్‌లో గతంలో 6.2 ఎకరాలు సుమారు ఎకరాకు 237 కోట్ల చొప్పున వేలం వేస్తే, ఎస్‌బీఐ కోర్టుకు ఎక్కిందని... ప్రస్తుతం ఈ అంశం హైకోర్టు పరిధిలో ఉందని వెల్లడించారు. అయినా, అదే సర్వే నంబర్‌లో మరో 10.63 ఎకరాలను వేలం వేయడం వెనుక ఆంతర్యం ఏమిటని.. న్యాయ వ్యవస్థ అంటే గౌరవం లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ భూమిపై అనేక వివాదాలు ఉన్నాయని.. భూమి ఎవరిదో తేల్చకుండా వేలం వేయడం ఎందుకన్నారు. భూమి ఎవరిదో తేల్చలేని ప్రభుత్వం.. భూమిని అమ్మడానికి మాత్రం ఎందుకు తొందరపడుతోందని అడిగారు. రూ.2,000 కోట్ల విలువైన హెరిటేజ్ భూములను అమ్మే హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎవరు ఇచ్చారంటూ మండిపడ్డారు. నాడు పీసీసీ అధ్యక్షుడిగా ప్రభుత్వ భూములను తెలంగాణ జాతి సంపదగా అభివర్ణించిన రేవంత్ రెడ్డి.. అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చారని..' ఇంచు ప్రభుత్వ భూమిని కూడా అమ్మబోము' అన్న హామీ ఏమైందని నిలదీశారు. అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వ భూములను అమ్మబోమని చెప్పిన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాటలకు విలువ లేదా అని అన్నారు. భూముల వేలంపై రేవంత్ రెడ్డి వైఖరి చూస్తుంటే ఊసరవెల్లి కూడా సిగ్గుపడే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. సుప్రీంకోర్టు కూడా ఆస్తిని పరిరక్షించడం, కొత్తగా ఆస్తి సృష్టించకుండా చూడాల్సిన అవసరాన్ని స్పష్టం చేసిందని హరీశ్ గుర్తుచేశారు. అలాంటి పరిస్థితుల్లో వివాదాస్పద భూమిని వేలం వేసి కొత్త హక్కులు సృష్టించడం ఏ విధమైన పరిపాలనా బాధ్యత అని ప్రశ్నించారు. ఆగస్టు 17, 21 తేదీల్లో జరగనున్న వేలాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అలాగే సర్వే నం.83కు సంబంధించిన హెరిటేజ్, రెవెన్యూ, సర్వే, వక్ఫ్ రికార్డులన్నింటినీ బయటకు తీసి సమగ్రంగా విచారణ జరిపి, వాస్తవాలు నిగ్గు తేల్చాలన్నారు. హక్కులు, వివాదాలు తేలకముందే ఈ భూములను కొనుగోలు చేస్తే.. భవిష్యత్తులో న్యాయపరమైన సమస్యలు తప్పవని హెచ్చరించారు. భవిష్యత్ తరాలకు అందించాల్సిన విలువైన హెరిటేజ్ భూములను అమ్మాలని చూడటం దారుణమని మాజీ మంత్రి అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారిలా కాకుండా.. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వ్యవహరించాలని హితవుపలికారు. అనుముల బ్రదర్స్ ప్రయోజనాల కోసం కాదని.. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, తెలంగాణ ప్రయోజనాలను కాపాడే ముఖ్యమంత్రిగా ఉండాలని... లేదంటే చరిత్ర హీనుడిగా మిగిలిపోతారని హరీశ్ రావు లేఖలో పేర్కొన్నారు.



## టెస్సరాక్ట్ సంస్థకు భూకేటాయింపులపై రాజకీయం

### భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మండిపాటు

న్యూఢిల్లీ,

టెస్సరాక్ట్ సంస్థకు కేటాయించిన భూములపై బీఆర్ఎస్ రాజకీయం చేస్తోందని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. దిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ ఎంపీలతో కలిసి ఆయన మాట్లాడారు. 'ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్‌లో బీఆర్ఎస్ హయాంలో 54 కంపెనీలకు భూ కేటాయింపులు జరిగాయి. వారి హయాంలో ఎకరాకు రూ.30లక్షల నుంచి రూ.80లక్షల చొప్పున ఇచ్చారు. మా ప్రభుత్వం వచ్చాక 8 కంపెనీలకు భూ కేటాయింపులు జరిగాయి. ఎకరా రూ.1.50 కోట్లకు కేటాయించాం. 5 ఎకరాలు కావాలని టెస్సరాక్ట్ సంస్థ 2024లో దరఖాస్తు చేసుకుంది. ఏడాదిపాటు పరిశీలించి ఆ సంస్థకు 2025లో భూమిని కేటాయించాం. అందరికీ కేటాయించినట్టుగానే ఆ సంస్థకు కూడా ఎకరా రూ.1.50 కోట్ల చొప్పున ఇచ్చాం. 2025 వరకు టెస్సరాక్ట్ సంస్థకు కొండల్‌రెడ్డి డైరెక్టర్, మేనేజింగ్ డైరెక్టర్ కాదని ఎంపీ చామల వివరించారు.

## అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌కు మద్దతు

### ప్రభుత్వ మద్దతు లేకుంటే పనులు జరగవు

### మాజీ స్పీకర్ పోచారం మరోమారు హాట్ కామెంట్స్



కామారెడ్డి, అక్షరకలం ప్రతినిధి

అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రి రేవంత్‌కి మద్దతు ఇచ్చానని ఎమ్మెల్యే పోయారం శ్రీనివాసరెడ్డి అన్నారు. అన్నం పెట్టిన వాళ్లను మరిచిపోతే పుట్టగతులుండవన్నారు. కేసీఆర్ చేశారు కాబట్టే.. చేశారని చెప్పానని.. రేవంత్ రెడ్డి ఇచ్చినవి కూడా చెబుతానని తెలిపారు. ఉన్నది ఉన్నట్లు చెప్పడం తన నైజమని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారాన్ని రేపిన విషయం తెలిసిందే. అభివృద్ధి నిధులకు సంబంధించి తనకు న్యాయం జరగలేదంటూ కామెంట్స్ చేశారు. దానికి కొనసాగింపుగా గురువారం కూడా వర్ని మండలం జాకోరా గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే... మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. ఇటీవల తాను చేసిన వ్యాఖ్యల్లో ఎలాంటి రాజకీయం దురుద్దేశం లేదని స్పష్టం చేశారు. తనకు స్వార్థం ఉందంటూ బుద్ధిహీనులు ప్రచారం చేస్తున్నారని, స్వార్థం ఉందని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. 'నా మాటల వెనుక రాజకీయం, రహస్యం లేదు. నేను డబ్బులకు అమ్ముడుపోయే వ్యక్తిని కాదు. నాకు ఎలాంటి స్వార్థం లేదు. ప్రజల కోసమే నా జీవితం' అని స్పష్టం చేశారు. పోరాటం చేస్తా తప్ప, తల వంచే రాజకీయం చేయనని స్పష్టం చేశారు. ప్రజల కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏమైనా చేస్తానన్నారు. ఎమ్మెల్యేకు ప్రభుత్వ సహకారం కావాలని.. ప్రభుత్వ సహకారం లేకుంటే ఏమి చేయలేమని పోచారం శ్రీనివాస రెడ్డి వెల్లడించారు.

## పిల్లల ఆరోగ్యంపై ఆటలొద్దు

### ఆహార పదార్థాల ప్యాకెట్లపై లేబుల్ వేయాల్సిందే

### మీతో కాకపోతే మేమే ఆ పని చేస్తాం

### కేంద్రానికి సుప్రీం కోర్టు చురకలు

న్యూఢిల్లీ,

అధిక మోతాదులో ఉప్పు, చక్కెర, సంతృప్త కొవ్వులు ఉండే ఆహార పదార్థాల ప్యాకెట్‌లపై లేబుల్స్ ఏర్పాటు చేసే విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు గురువారం గట్టి హెచ్చరిక చేసింది. 'మీరు చేయలేకపోతే మేమే చేస్తాం' అంటూ కేంద్రానికి తేల్చి చెప్పింది. ప్రజల ఆరోగ్యానికి, ముఖ్యంగా పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన అంశాల్లో కార్పొరేట్ ఒత్తిళ్లకు తలొగ్గకూడదని స్పష్టం చేసింది. జస్టిస్ జేబీ పర్దీవాలా, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌తో కూడిన ధర్మాసనం ఈ అంశంపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని విచారించింది. ఆహార పదార్థాలపై హెచ్చరిక లేబుల్స్ విషయంలో కేంద్ర ప్రభుత్వం, భారత ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ (ఈఃూంఎ) వ్యవహరిస్తున్న తీరుపై ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.

## తెలంగాణను దోచుకోవడంలో బిఆర్ఎస్‌తో పోటీ

### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ ఎంపి రఘునందన్ రావు

### యూనిటీమాల్ ఒప్పందాలపై విచారణ జరగాలని డిమాండ్

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణలో ప్రజల సొమ్ము దోచుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ పడుతున్నాయని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్ల అవినీతిని మించి కాంగ్రెస్ దోచుకోవాలని చూస్తోందని విమర్శించారు. ఈ రెండు పార్టీలు ఒకే నాణెళినికి ఇరువైపులా ఉన్నటువంటివని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా యూనిటీ మాల్ పేరుతో జరిగిన ఒప్పందంపై సమగ్ర విచారణ జరపాలని ఎంపీ డిమాండ్ చేశారు. కేంద్రం ఇచ్చిన రూ.202 కోట్లతో యూనిటీ మాల్ నిర్మించాలని నిర్ణయించారని ఎంపీ రఘునందర్ రావు అన్నారు. అందుకు తెలంగాణ ప్రభుత్వం ఆరు ఎకరాలకు పైగా భూమి ఇచ్చిందన్నారు. అయితే, ఈ ఒప్పందంలో అవినీతి జరిగిందన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలపై విచారణ జరగాలని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ ప్రజల దృష్టిని మళ్లిస్తున్నాయని రఘునందన్ రావు విమర్శించారు. వీళ్లిద్దరూ అవినీతిలో అన్నదమ్ములంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ సందర్భంగా తెలంగాణలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం రావాలని ప్రజలకు బీజేపీ విజ్ఞప్తి చేస్తోందన్నారు. హైదరాబాద్‌లో భూముల విలువ ఎకరాకు వందల కోట్లకు చేరిందని, ప్రజల ఆస్తులను విక్రయించే హక్కు ప్రభుత్వాలకు లేదని ఎంపీ తేల్చి చెప్పారు. ప్రజల ఆస్తులకు ప్రభుత్వాలు కస్టోడియన్లుగా ఉండాలని, అంతేకానీ యజమానులుగా వ్యవహరించొద్దని ఆయన పేర్కొన్నారు. కేటీఆర్ తప్పు చేస్తే విచారణ జరిగినప్పుడు, కాంగ్రెస్ తప్పు చేస్తే విచారణ ఎందుకు ఉండకూడదని ప్రశ్నించారు. 2018లో బీఆర్ఎస్ హయాంలో 10 ఎకరాల భూమిని ప్రైవేట్ సంస్థకు కేటాయించారని, దానిపైనా విచారణ జరగాలన్నారు. ఈ రెండు భూకేటాయింపు ఒప్పందాలపై సమదృష్టితో దర్యాప్తు జరపాలని రఘునందన్ డిమాండ్ చేశారు. యూనిటీ మాల్, గత బీఆర్ఎస్ భూకేటాయింపులపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ కోరుతూ కేంద్ర విజిలెన్స్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు ఎంపీ చెప్పుకొచ్చారు. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టుపై డీపీఆర్ నుంచి చివరి చెల్లింపు వరకు సీబీఐ విచారణ జరపాలన్నారు. కేవలం మూడు బ్యారేజీలపై కాకుండా మొత్తం ప్రాజెక్టుపై దర్యాప్తు చేయాలన్నారు. కాళేశ్వరం మొత్తం ప్రాజెక్టుపై విచారణ జరిపించాలని కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాయాలని ఎంపీ సూచించారు. దానిపై కేంద్ర హోంమంత్రిని కలిసి దర్యాప్తు జరిగేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. మరోవైపు, రింగ్ రోడ్డు, ఫార్ములా–ఈ రేస్, కాళేశ్వరం అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మాట మార్చిందని ఎంపీ మండిపడ్డారు.

## మైనారిటీ రిజర్వేషన్లకు మోదీ, అమిత్ షా వ్యతిరేకం

### రద్దు కోసం అత్యున్నత న్యాయస్థానాల వరకూ వెళ్లారు

### అయినా చిత్తశుద్ధితో కాంగ్రెస్ అమలు చేసింది

### హిందూ, ముస్లింలను రెండుకళ్లలా చూస్తోంది

### కాంగ్రెస్ అంటేనే సెక్యులర్ పార్టీ

### బీఆర్ఎస్ ప్రభుత్వంపైనా విమర్శలుతెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్:

ముస్లిం మైనారిటీ రిజర్వేషన్లు అడ్డుకునేందుకు కొన్ని రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నాయని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ముస్లింలకు కాంగ్రెస్ 4 శాతం రిజర్వేషన్లు కల్పించిందని, వీటిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్ల రద్దు కోసం అత్యున్నత న్యాయస్థానాల వరకూ వెళ్లారని ముఖ్యమంత్రి విమర్శించారు. అయినా చిత్తశుద్ధితో కాంగ్రెస్ అమలు చేసిందన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మైనారిటీల ప్రతిభా సదస్సుకు సీఎం రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో ప్రతిభ కనబరిచిన పలువురు మైనారిటీలకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మైనారిటీ రిజర్వేషన్లకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యతిరేకమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ నేతృత్వంలోనే మైనారిటీలకు సంక్షేమం అందుతోందని చెప్పారు. కాంగ్రెస్ అంటేనే సెక్యులర్ పార్టీ అని, హిందూ, ముస్లింలను రెండుకళ్లలా చూస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపైనా ముఖ్యమంత్రి విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం గ్రూప్–1 పరీక్షలను నిర్వహించలేకపోయిందని ఎద్దేవా చేశారు. ఓ ఆర్ఎంపీ డాక్టర్‌ను టీజీపీఎస్సీ సభ్యుడిగా నియమించారని సీఎం ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశామని సీఎం రేవంత్ పేర్కొన్నారు. యూపీఎస్సీ తరహాలో టీజీపీఎస్సీని బలోపేతం చేశామని ధీమా వ్యక్తం చేశారు. రిటైర్డ్ డీజీపీని టీజీపీఎస్సీ ఛైర్మన్‌గా నియమించామని చెప్పుకొచ్చారు. ఎంతో పారదర్శకంగా గ్రూప్–1 పరీక్షలు నిర్వహించామని తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నిఖత్ జరీన్ కోసం నిబంధనలు పక్కనపెట్టి మరీ గ్రూప్–1 ఉద్యోగం ఇచ్చామని, క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామని సీఎం రేవంత్ గుర్తు చేశారు.

# సీతారామ ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయాలి

### నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో మంత్రి తుమ్మల భేటీ..

### సీతారామ ప్రాజెక్టు పనులపై సుదీర్ఘ చర్చ

### మూడో నుంచి నాలుగో పంప్ హౌస్ మధ్యలో 532 ఎకరాల భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి

### జూలూరుపాడు టన్నెల్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### సాగర్ ఆయకట్టు పంటలకు మరోసారి నీటిని విడుదల చేయాలి

**అక్షర కలం/ ఖమ్మం ఉమ్మడి బ్యూరో:**

సీతారామ ఎత్తిపోతల పథకం పనుల పురోగతిపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం భేటీ అయ్యారు. సీతారామ ప్రాజెక్టుతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీటి అవసరాలు, ప్రాజెక్టు పనుల పురోగతిపై ఇరువురు మంత్రులు సుదీర్ఘంగా చర్చించారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా రైతులకు త్వరితగతిన సాగునీరు అందేలా పెండింగ్ పనులను వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల కోరారురు. 45 కోట్లతో 532 ఎకరాల భూసేకరణను త్వరగా పూర్తి చేయాలి... మూడో పంప్‌హౌస్ నుంచి నాలుగో పంప్‌హౌస్ వరకు నీటిని తరలించేందుకు అవసరమైన 532 ఎకరాల భూసేకరణ ప్రక్రియను రూ. 45 కోట్లతో చేపట్టినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. దమ్మపేట, అశ్వారావుపేట, ములకలపల్లి మండలాల పరిధిలో ఈ భూసేకరణ పూర్తయితే ఆయా ప్రాంతాలకు గోదావరి జలాలు అందుతాయని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే సుమారు 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు.

**సంబంధిత పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలి: మంత్రి తుమ్మల**



ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, సీతారామ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతుల భూములన్నీ సస్యశ్యామలం చేయాలని నీటిపారుదల శాఖ మంత్రిని కోరారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఆయకట్టు రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ ప్రాజెక్టు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భూ సేకరణ, పైప్ లైన్ నిర్మాణం పనుల్లో జాప్యం జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.
ములకలపల్లి మండలం కమలాపురంలోని మూడో పంప్‌హౌస్ నుంచి దమ్మపేట మండలం లోని నాలుగో పంప్‌హౌస్ వరకు కాలువ ద్వారా నీటిని తరలించే ప్రతిపాదనలు ఉన్నాయని మంత్రి తెలిపారు. అయితే నాలుగో పంప్‌హౌస్ నుంచి దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లోని చెరువులకు గోదావరి జలాలను కాలువల ద్వారా అందించే ప్రతిపాదనలకు బదులుగా పైప్‌లైన్ ద్వారా నీటిని అందించేలా ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. పైప్‌లైన్ పనులకు అవసరమైన అంచనాలు రూపొందించి, నిధులు విడుదల చేసి పనులను చేపడితే భూసేకరణ వ్యయం తగ్గడంతో పాటు రైతులు తమ భూములను కోల్పోవాల్సిన అవసరం ఉండదని మంత్రి తుమ్మల వివరించారు. జూలూరుపాడు టన్నెల్ పనులు వేగవంతం చేయండి...
జూలూరుపాడు టన్నెల్ పనులను త్వరితగతిన పూర్తి చేసి పాలేరు జలాశయానికి నీటిని అందించాలని మంత్రి తుమ్మల కోరారు. సాగర్ ఆయకట్టు పరిధిలోని వైరా, లంకసాగర్ ప్రాంతాలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా ఇటీవల నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కొనసాగితే ఆయకట్టు పరిధిలోని పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని, రైతుల పంటలను రక్షించేందుకు సీతారామ ప్రాజెక్టు ద్వారా మరోసారి సాగునీటిని విడుదల చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. మంత్రి తుమ్మల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రెండు మూడు రోజుల్లో సాగర్ ఆయకట్టు పంటలకు నీరందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీతారామ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ, పైప్‌లైన్, టన్నెల్ తదితర పనులను వేగవంతం చేసి, రైతులకు వీలైనంత త్వరగా సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల తెలిపారు.

## హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో పాల్గొన్న జె స్ ర్

**అక్షర కలం సిద్దిపేట ఆగష్టు 13:**



దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటిచెప్పేలా నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా' పిలుపులో భాగంగా హుస్నాబాద్ పట్టణంలో బీజేపీ పట్టణ శాఖ అధ్యర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటిపై భారత జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జె.ఎస్.ఆర్ మాట్లాడుతూ "మన త్రివర్ణ పతాకం భారతదేశ ఆత్మగౌరవానికి, సార్వభౌమాధికారానికి, త్యాగానికి ప్రతీక. మన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీపిలుపు మేరకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి, మన దేశభక్తిని మరియు ఐక్యతను ప్రపంచానికి చాటిచెప్పాలి. ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత," అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావాన్ని నింపడమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానిక నాయకులు, యువకులు, మహిళలు మరియు ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. నాయకులు మరియు కార్యకర్తలు త్రివర్ణ పతాకాలను చేతబూని "భారత్ మాతాకీ జై" మరియు "వందేమాతరం" నినాదాలతో పట్టణ పరిసర ప్రాంతాల్లో ఘనంగా ర్యాలీ నిర్వహించారు.

## జిజిహెచ్ మహేశ్వరం ఆసుపత్రి లో ఘనంగా నిర్వహించిన "హర్ ఘర్ తిరంగా"కార్యక్రమం :



**హైదరాబాద్ కరస్పాండెంట్ : ( అక్షర కలం : ఆగష్టు 13,)**

రంగారెడ్డి జిల్లా జిజిహెచ్ మహేశ్వరం ఆసుపత్రిలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహేశ్వరం ఆసుపత్రి సూపరింటెండెంట్ బి. నాగేందర్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ దేశమైనా ఆ దేశ ప్రజలతో నిర్మించబడుతుందని అన్నారు మన జెండాపై గర్వంతో, హృదయంలో సేవా భావంతో మనమందరం ముందుకు సాగుదాం అన్నారు. ఈ కార్యక్రమం దేశంపై మనకున్న నిబద్ధతను మరియు వెలువలను ప్రతిబింబిస్తుందన్నారు. కార్యక్రమానికి ముందు జిజిహెచ్ మహేశ్వరం సూపరిండెంట్ డాక్టర్ బి నాగేందర్ ఆధ్వర్యంలో ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ మహేశ్వరం ఆసుపత్రికి సంబంధించిన సి ఎస్ ఆర్ ఎమ్ ఓ, డాక్టర్ దామోదర్ రావు, డాక్టర్ రాజ్ కుమార్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమాశంకర్ ఆసుపత్రి హెచ్ ఓ డి లు డాక్టర్ అనిల్ కుమార్, అన్ని విభాగాల హెచ్వోడీలు అసిస్టెంట్ మరియు అసోసియేట్ ప్రొఫెసర్లు, నర్సింగ్ అధికారులు, ఆసుపత్రి ఫ్యాకల్టీ, పేషంట్ అటెండర్లు, పాల్గొన్నారు.

## ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి.... - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....

**మెదక్, ఆగష్టు13(అక్షర కలం):**

రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించేలా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ స్పష్టం చేశారు. గురువారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ నుండి జిల్లా వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో గూగుల్ మీట్ నిర్వహించారు. జిల్లాలోని పంటల వివరాలను వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.



ఆగస్టు , సెప్టెంబర్ మాసాలలో ఎల్ ని నో ప్రభావం వల్ల వర్షాలు తక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారని, వరి పంటను సాగు చేస్తున్న రైతులు వరి సాగు కోసం ఎక్కువ నీరు అవసరం అవుతుందని, ఆగస్టు సెప్టెంబర్ మాసాల్లో వర్షాలు తగ్గడం వల్ల వరి పంటలు ఎండిపోయే అవకాశం ఉందని, పంటలు ఎండిపోవడం వల్ల దిగుబడి తగ్గి రైతులకు నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. ఇలాంటి పరిస్థితులపై వ్యవసాయ అధికారులు గ్రామాల్లోని గ్రామ సర్పంచులకు, రైతులకు ఆరుతడి పంటలు, ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, విస్తరణ అధికారుల తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి స్థలంపై వివాదం ,నారాయణపేట డిపివో కి పిర్యాదు:

**- ఇంటి పత్రాలు పరిశీలించి,మాకు న్యాయం చేయాలి :**

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు,13)
నారాయణపేట జిల్లా : జిల్లా కేంద్రంలోనీ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకట్రాములు కి ధన్వాడ గ్రామానికి చెందిన పోలపోల వెంకట్రాములు , పోలపోల కిష్టన్న , ఇద్దరి ఇంటి పత్రాలు పరిశీలించి మాకు



న్యాయం చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఇందులో మేము తారీకు 27-12-1992 సంవత్సరంలో కిషన్ రావ్ ధన్వాడ వారి దగ్గర సర్వేనెంబర్ 399లో పట్ట భూమి గల ప్లాట్ లలో మేము ఇద్దరం అన్నదమ్ములము 210 గజాల స్థలాన్నీ తీసుకోని సబ్ రిజిస్టర్ గారి దగ్గర రిజిస్ట్రేషన్ చేసుకొని,ఇల్లు నిర్మించుకున్న క్రమములో మా ఇంటి పక్కన ఉన్న పోల పోల శ్రీనివాస్ ,ఆయన కుటుంబీకులలో ఉన్న గోపాల్ , అంజమ్మ అనే ఇద్దరు వికలాంగులు దుర్బుద్ధితో, దౌర్జన్యం గా తనకున్న ఇల్లు 150 గజాల స్థలం తనకున్న డాక్యుమెంటు ప్రకారంగా కాకుండా కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం 180 గజాలకు పర్మిషన్ ఇవ్వాలని పంచాయతీ సెక్రెటరీ పై ఒత్తిడి తెచ్చి, తనను బ్లాక్ మెయిల్ చేస్తూ,రోజు వారిగా మమ్మల్ని దుర్భాసలాడుతూ, మానసికంగా ఇబ్బంది పెడుతూ, మాపై సవాల్ విసిరుతూ , మీ అంతు చూస్తామని, మేము వికలాంగులాం మేము ఏమైనా చేస్తామని, మా మీదికి కావాలని కుట్రపూరితంగా దాడికి దిగుతున్నారు. , పోల పోల శ్రీనివాసులు ఇంటి నిర్మాణం చేసుకున్న తన డాక్యుమెంటును , మా యొక్క డాక్యుమెంటును పరిశీలించి న్యాయబద్ధంగా మాకు న్యాయం చేయాలని డిపిఓ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇందులో పోల పోల బాలరాజు,కథలప్ప,గుండ్లకుంట నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి -- షాదీ ముబారక్ స్టేపై మంత్రి లక్ష్మణ్ స్పందన.

**కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టు విధించిన మధ్యంతర స్టే బాధాకరం : మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

జగిత్యాల ఆగస్టు 13 (అక్షర కలం జిల్లా కలెక్టరేట్‌లో గురువారం మధ్యాహ్నం ఒకటి గంటలకు నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ .. ఈ స్టేకు ప్రస్తుత ప్రభుత్వం కారణం కాదని, గత ప్రభుత్వ విధానాల్లోని లోపాలే కారణమని పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టు స్టే రావడం బాధాకరమన్నారు. అయితే ఈ



స్టే ప్రస్తుత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల రాలేదని స్పష్టం చేశారు.
గత ప్రభుత్వ హయాంలో జారీ చేసిన జీవోలు, చట్టాల్లోని సాంకేతిక లోపాల కారణంగానే న్యాయపరమైన సమస్యలు తలెత్తాయని తెలిపారు. గత ప్రభుత్వం రూపొందించిన విధానాల్లో ఉన్న లొసుగులపైనే కోర్టు అభ్యంతరాలు వ్యక్తం చేసిందన్నారు.పథకాల అమలుకు ఎలాంటి ఆటంకం లేకుండా ప్రభుత్వం తరపున సమగ్ర కౌంటర్ దాఖలు చేస్తామని, హైకోర్టులో బలమైన వాదనలు వినిపిస్తామని మంత్రి వెల్లడించారు. అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి అన్యాయం జరగకుండా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్‌రెడ్డి చేసిన విమర్శలపై స్పందించిన మంత్రి లక్ష్మణ్.. ఆ వ్యాఖ్యలను ఆయన వయసుకు, విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. వాస్తవాలను పక్కనపెట్టి రాజకీయ విమర్శలు చేయడం సరికాదని సూచించారు.గత దీ=ా ప్రభుత్వంఅనుసరించిన ఆర్థిక విధానాల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిందని, భారీ అప్పులు, ఆర్థిక క్రమశిక్షణ లోపం కారణంగా ఖజానాపై భారం పెరిగిందన్నారు. ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రస్తుత ప్రభుత్వం కృషి చేస్తోందని, సంక్షేమ పథకాల అమలుపై పూర్తి నిబద్ధతతో ముందుకు సాగుతామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్పష్టం చేశారు..... ఈ సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వెలుమ కార్పొరేషన్ చైర్పర్సన్ జువ్వాడ నరసింహారావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్, తదితరులు పాల్గొన్నారు.

## యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా వ్యాపార రంగంలోకి రావాలి

### చికెన్ సెంటర్ ప్రారంభించిన యువకుడిని అభినందించిన ప్రజా జాగృతి సమితి అధ్యక్షులు

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13;**

యువత ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురుచూడకుండా తమ ఆసక్తి, నైపుణ్యాలకు అనుగుణంగా స్వయం ఉపాధి, వ్యాపార రంగాల్లోకి రావాలని ప్రజా జాగృతి సమితి అధ్యక్షులు అడ్వకేట్ రాజలింగు మోతె పిలుపునిచ్చారు. జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని సూపర్ బజార్ ఏరియాలో గురువారం ఓ చికెన్ సెంటర్‌ను ప్రారంభించిన యువకుడిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా రాజలింగు మోతె మాట్లాడుతూ, యువతలో వ్యాపార ఆలోచనా విధానం పెరగాల్సిన అవసరం ఉందన్నారు. చిన్న వ్యాపారంతో ప్రారంభించి కష్టపడి, నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ క్రమంగా అభివృద్ధి సాధించవచ్చని తెలిపారు. వ్యాపారం చేయడం ద్వారా స్వయం ఉపాధి పొందడంతో పాటు భవిష్యత్తులో మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగవచ్చని అన్నారు. యువత ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి, రుణ, శిక్షణా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యాపారంలో నిజాయితీ, నాణ్యత, పరిశుభ్రత, వినియోగదారుల పట్ల మంచి ప్రవర్తన ఎంతో ముఖ్యమని తెలిపారు. యువత ఉద్యోగాల కోసం వెతికే స్థాయి నుంచి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా జాగృతి సమితి సభ్యులు, స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, సౌకర్యాలు కల్పించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13:**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు, పౌష్టికాహారం, శుద్ధమైన త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు కేటాయించిన స్థలాన్ని సందర్శించి పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, తరగతి గదులు, భోజనశాల, వంటశాల, త్రాగునీటి వసతి, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, పాఠశాలలో విద్యార్థుల స్థాయికి అనుగుణంగా, వారికి సులభంగా అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను బోధించాలని, విద్యార్థులలో చదువుపై ఆసక్తిని పెంపొందించే విధంగా బోధనా పద్ధతులను అవలంబించాలని, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం సకాలంలో అందించాలని, విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో శుభ్రత, నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని,



పాఠశాల పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పారిశుధ్య చర్యలను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటులో భాగంగా బెల్లంపల్లి నియోజకవర్గానికి కేటాయించిన పాఠశాల నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ పాఠశాల నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని తెలిపారు. మండల తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. వివిధ ధ్రవపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అధికారులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి మండల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. అనంతరం కన్నెపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు సైకిళ్లు, కుట్టుమిషన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు మదాసి రమాదేవి బాల్య మిత్రురాలు ఎంటి రాజేశ్వరి సహకారంతో సుమారు 1 లక్ష 80 వేల రూపాయల విలువ గల సైకిళ్లు, కుట్టుమిషన్ విద్యార్థులకు అందించడం జరిగిందని తెలిపారు. బాలికల విద్యాభ్యాసానికి ఇటువంటి సహకారం అందించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పారిశుధ్య నిర్వహణ అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందిస్తూ వారి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. మండల తహశీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను సందర్శించి ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నెన్నెల మండలం నందులపల్లి గ్రామపంచాయతీని సందర్శించి గ్రామంలోని పారిశుధ్య నిర్వహణ, ఇటీవల కురిసిన వర్షాలతో ఏర్పడిన పరిస్థితులను పరిశీలించారు.


అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# డీ లిమిటేషన్‌తో ప్రజలకు ఒరిగేదేమీ లేదు !

**కాలనుగుణంగా నడుచుకోవడం..ప్రజల ఆకాంక్షలను పట్టించుకోవిడం పాలకుల కర్తవ్యం. శ్రీరాముడంతటి వాడు ప్రజల మనసెరిగి పాలన చేశారు. పూర్వం రాజులంతా అలాగే నడుచుకునే వారు. అలాకాకుండా పీడించిన వారు చరిత్రలో కనుమరుగయ్యారు. నిరంకుశంగా పాలించిన వారు సైతం చరిత్ర లేకుండా పోయారు. భారతదేశంలో అనేకానేక సమస్యలు ఇప్పుడు వస్తున్నాయి. వాటిని పట్టించుకోవడం మానేసిన అధికార, విపక్ష సభ్యులు తమ మానాన తాము సాగుతున్నారు. ఈ మధ్యకాలంలో పార్లమెంట్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలేవీ పెద్దగా చర్చించడం లేదు. పాలకులు అనుకున్నది మాత్రమే చట్టంగా మారుతోంది. దానిపైనా చర్చలు లేవు. విపక్షాలు కూడా గందరగోళం సృష్టించి బయపటడడం ద్వారా రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నాయి. ఈ క్రమంలో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నీరుగారి పోయాయి. ఎవరి పట్టు వారు పట్టడంతో రోజూ సభలను వాయిదా వేయడం మినహా ముందుకు కదలడం లేదు. జంతర్‌మంతర్ ఘటనకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్వయంగా వచ్చి క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ డిమాండ్ చేయడంతో పార్లమెంటు ఉభయ సభలు ఈ వర్షాకాల సమావేశాల్లో సజావుగా జరగడమే లేదు. మరో వైపు పార్లమెంటులో విపక్షాల నినాదాలు, పోడియంలోకి దూసుకుని రావడం, స్పీకర్ ఓంబిర్లా వారించడం నిత్యకృత్యంగా మారాయి.**

దీంతో సమావేశాలను విపక్ష పార్టీలు కావాలనే స్తంభింపచేస్తున్నాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే అధికార పార్టీ సభ్యులు కూడా మకరద్వారం వద్ద ప్రతిపక్షాలను నిలదీస్తూ 'రాహుల్ గాంధీ జవాబ్ దో..' అని నినాదాలు చేశారు. ఇండియా కూటమి భాగస్వామి జార్ఖండ్ ముక్తి మోర్చా అధికారంలో ఉన్న జార్ఖండ్‌లో విద్యార్థులపై జరిగిన లాఠీ ఛార్జీతో అధికార పార్టీ సభ్యులకు అవకాశం లభించింది. అందుకే జార్ఖండ్‌పై జవాబ్‌దో అంటూ ఎదురుదాడికి దిగారు. అయితే ఇవేవీ ప్రజలకు ఉపయోగపడే వ్యవహారాలు కావు. అటు అధికార పార్టీ, ఇటు విపక్ష పార్టీలు రెండూ బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నాయనడంలో ఎలాంటి సంకోచం అవసరం లేదు. నినాదాలు చేస్తున్న పాలక, ప్రతిపక్ష సభ్యుల తీరును పత్రికలు, ఛానళ్లు కవర్ చేస్తూ...తమవంతు బాధ్యతను నిర్వహి స్తున్నాయి. నిజానికి వర్షాకాల సమావేశాల్లో ఏవో అద్భుతాలు జరుగుతాయనుకున్నారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లు, ఎఫ్‌సీఆర్‌ఐ బిల్లు, వికసిత్ భారత్ శిక్షా అనుసంధాన్ బిల్లు మొదలైన వాటిని ఆమోదం పొందేలా మోడీ వ్యూహం సిద్ధం చేసుకున్నారని అంతా భావించారు. నిజానికి ఈ బిల్లులను ఆమోదింపచేసేందుకు నరేంద్రమోదీ బృందం రంగం సిద్ధం చేసింది. బెంగాల్‌లో విజయం తర్వాత రెట్టించిన ఉత్సాహంతో తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన 20 మంది ఎంపీలను చీల్చి ఒక అనామక పార్టీలో చేరేలా చేశారు. ఉద్ధవ్ ఠాక్రేకు చెందిన శివసేన ఎంపీలను తమ వైపుకు లాగారు. ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఏడుగురు రాజ్యసభ సభ్యులను బీజేపీ వైపునకు తిప్పుకున్నారు. తమిళనాడులో విజయ్ పార్టీకి కాంగ్రెస్ మద్దతునిచ్చిన తర్వాత ఇండియా కూటమినుంచి వైదొలగిన డీఎంకేతో బేరసారాలు ఆడారు. శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సీపీతో కూడా మంతనాలు జరిపారు. ఏ పార్టీనైనా ఎప్పుడైనా చీల్చగల, ఎవరినైనా దెబ్బతీయగల నరేంద్రమోదీ ఏదైనా సాధించగలరని ఎన్‌డిఎ మద్దతుదారులంతా భావించారు. కానీ ఇలా తలకిందులు అవుతుదని వారు కూడా భావించి ఉండరు. బహుశా మోడీ కూడా ఇలా జరుగుతుందని ఊహించి ఉండరు. అంతా తాను అనుకున్నట్లుగా సజావుగా సాగిపోతుందని అనుకుని ఉంటారు. నిజానికి పార్లమెంట్ ప్రారంభం రోజే మోడీ సభకు హాజరై ఉంటే పరిస్థితి మరోలా ఉండేది. కాక్రోచ్ పార్టీ ఉద్యమంతో అంతా తలకిందులయ్యింది. ముఖ్యంగా కాక్రోచ్ జనతా పార్టీ ఆవిర్భావం, విద్యార్థుల ఆందోళన, మోదీని అవహేళన చేయడం, ఆయన ప్రతి చర్యనూ ప్రశ్నించడం వంటివన్నీ మోదీ నాయకత్వాన్ని నిలదీస్తూ వచ్చాయి. ఆందోళన ఫలితంగా కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి రావడం కూడా ఓ రకంగా ఎదురుదెబ్బగానే భావించాలి. ఢిల్లీలో విద్యార్థుల నిరసన దేశ వ్యాప్తంగా అనేక నగరాల్లో ప్రకంపనలు సృష్టించడంతో బీజేపీ, సంఘ్‌ను పునరాలోచనలో పడేలా చేశాయనడంలో సందేహం లేదు. ఇప్పుడు దాని ప్రభావంతోనే జార్ఖండ్‌లోనూ ప్రకంపనలు సృష్టిస్తోంది. అయితే దీనివెనక ఎవరి హస్తం ఉందన్న ఆరా తీస్తూనే ఉన్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే పాలకులు ప్రజల మనసెరిగి ప్రవర్తించాలి. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా సాగాలి. ఇప్పటికైనా విద్యార్థుల ఆందోళనలను సానుకూల దృక్పంథంతో పరిశీలిస్తే, సమస్యను పరిష్కరిస్తే మంచిది. ఇదొక్కటే కాదు.. అనేక సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలి. నిరుద్యోగం, వైద్యరంగం, అధిక ధరలు, వంటివాటిని యుద్ధప్రాతిపదిక పరిష్కరించాలి. డీ లిమిటేషన్ ప్రజలకు అవసరం లేని వ్యవహారం. ఇది కేవలం రాజకీయ పార్టీలకు సంబంధించినదే కనుక దీనిని పక్కన పెట్టడం మంచిది. మహిళా బిల్లును ప్రస్తు పార్లమెంట్ సభ్యుల సంఖ్యకే పరిమితం చేయడం మంచిది. ఎంపిలు పెరిగితే ఆర్థిక భారం తప్ప ప్రజలకు ఒరిగేదేమీ లేదు. ఈ దిశగా కృషి చేయకుంటే మోడీ సర్కార్‌కు కష్టాలు తప్పవు. దేశంలో పెరుగుతన్న నిరుద్యోగ సమస్యలతో పాటు, అధిక ధరలు, దోపిడీలు, సైబర్ మోసాలు వంటివన్నీ పరిస్కరించదగ్గ సమస్యలే. కనుక వీటిపై మోడీ సర్కార్ దృష్టి సారిస్తే ప్రజలు ఆదరిస్తారు.




# బీసీ మహిళల ఆర్థిక స్వావలంబనకు 'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు'

## 119 నియోజకవర్గాల్లో 1.19 లక్షల ఆటోమేటిక్ కుట్టు మిషన్ల పంపిణీకి శ్రీకారం

## ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 15 వరకు దరఖాస్తుల స్వీకరణ

## 100 శాతం సబ్సిడీపై ఒక్కో కుట్టు మిషన్ విలువ రూ.12 వేలు

## బీసీ మహిళల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపర్చి ఆర్థిక వృద్ధి సాధించడమే లక్ష్యం: మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్: కరస్పాండెంట్ ( అక్షర కలం, ఆగస్టు 13:)**

బీసీ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, కుట్టు వృత్తి ద్వారా స్వయం ఉపాధి పొందేలా ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు' పథకాన్ని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా పాలన ప్రభుత్వంలో బీసీ మహిళల స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారతకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. బీసీ మహిళలకు 100 శాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టు మిషన్లు అందించి, వారిని కేవలం ప్రభుత్వ పథకాల లబ్ధిదారులుగా కాకుండా స్వయం ఉపాధి పొందే మహిళా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

**1.19 లక్షల మహిళలకు ప్రయోజనం**

రాష్ట్రంలోని 119 శాసనసభ నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 1,000 చొప్పున మొత్తం 1,19,000 ఆటోమేటిక్ కుట్టు మిషన్లను పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఒక్కో కుట్టు మిషన్ విలువ రూ.12,000 కాగా, లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా 100 శాతం సబ్సిడీపై అందజేస్తామని చెప్పారు. ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 15 వరకు అర్హులైన బీసీ మహిళల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు మంత్రి వెల్లడించారు.

**పేద, ఒంటరి మహిళలకు ప్రాధాన్యత**

కుట్టు వృత్తిపై ఆసక్తి ఉన్న నిరుద్యోగ బీసీ మహిళలకు ఈ



పథకం ద్వారా స్వయం ఉపాధి కల్పించడమే ప్రధాన ఉద్దేశమని మంత్రి తెలిపారు. అత్యంత పేదలు, వితంతువులు, ఒంటరి మహిళలు, నిరాశ్రయులు, అనాథలు, వికలాంగులు, అలాగే కుట్టు వృత్తిలో అనుభవం ఉన్న మహిళలకు నిబంధనల మేరకు ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. కుట్టు మిషన్ల వినియోగంపై అవసరమైన శిక్షణను కూడా తప్పనిసరి చేస్తున్నట్లు తెలిపారు.

మొదటి దశలో 1.19 లక్షల మందికి అవకాశం

కుట్టు మిషన్లు కోరుకునే మహిళల సంఖ్య ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, మొదటి దశలో 1.19 లక్షల మంది అర్హులకు ప్రయోజనం కల్పిస్తామని మంత్రి చెప్పారు. భవిష్యత్‌లో పథకాన్ని మరింత విస్తరించి ఎక్కువ మంది బీసీ మహిళలకు ప్రయోజనం కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

**మహిళల ఉపాధికి ప్రభుత్వం అండ**

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు, ఇతర స్వయం ఉపాధి కార్యక్రమాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. అదే విధంగా 'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు' పథకం ద్వారా బీసీ మహిళలకు ఇంటి నుంచే ఆదాయం పొందే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. బీసీ సంక్షేమ శాఖ ద్వారా ఆత్మగౌరవ భవనాలకు నిధులు కేటాయిస్తూ, వాటి నిర్మాణాలను పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. ఇటీవల బలహీన వర్గాల ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి బీసీల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని చెప్పారు. కులగణన అనంతరం బీసీల అభివృద్ధికి సంబంధించిన తదుపరి కార్యాచరణను ముందుకు తీసుకెళ్తామని మంత్రి పేర్కొన్నారు.

పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణకు భారీగా తరలిరావాలి

ఈనెల 14వ తేదీ సాయంత్రం 4 గంటలకు హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్ ఎదురుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఆవిష్కరించనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ చాంపియన్‌గా నిలుస్తోందని, మహాత్మా జ్యోతిబాపూలేను స్మరించుకుంటూ ప్రగతి భవన్‌ను "మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్" గా, సచివాలయాన్ని "డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం""గా పేరు మార్చినట్లు తెలిపారు. అలాగే ఈనెల 18వ తేదీన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని మంత్రి తెలిపారు. ఈ రెండు కార్యక్రమాల్లో బీసీ ప్రజాప్రతినిధులు, బీసీ సంఘాల నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు ఈర్లపల్లి శంకరయ్య, నవీన్ యాదవ్, కాలేరు వెంకటేష్, వివిధ కులాల కార్పొరేషన్ చైర్మన్లు, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బాలమయాదేవి, బీసీ సంక్షేమ శాఖ అధికారులు మల్లయ్య బట్టు, అలోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల సొంతింటి కల సాకారం

**-----ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల్లో పాల్గొన్న**

**------ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి ఆగస్టు 13 ప్రతినిధి అక్షర కలం వై రమేష్,**

పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారుల గృహప్రవేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై నూతన గృహాల్లోకి అడుగు పెడుతున్న లబ్ధిదారులను ఆశీర్వదించిన వారికి నూతన వస్త్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి, వారు గౌరవంగా జీవించేందుకు సొంత గూడు కల్పిస్తున్నామని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ



ఇల్లు మంజూరై నూతన గృహాల్లోకి అడుగు పెడుతున్న లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇల్లు లేక అద్దె ఇళ్లలో, ఇబ్బందులతో జీవించాల్సి వచ్చిందని తెలిపారు. గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని హామీలు ఇచ్చినప్పటికీ తమ సమస్యలను పట్టించు కోలేదని, సంవత్సరాల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా తమకు సొంత ఇల్లు మంజూరు కావడంతో తమ సొంతింటి కల నెరవేరిందని లబ్ధిదారులు తెలిపారు.

తమ కుటుంబాలకు సొంత గూడు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి, తమ సమస్యను పట్టించుకుని సహకరించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

ఇందిరమ్మ ఇంట్లో గృహప్రవేశం చేసిన లబ్ధిదారులు

1. పుట్టమాని రజిత -- బాలరాజ్
2. శెట్టి జ్యోతి -- బస్వరాజ్
3. ఎం. సుజాత -- యాదయ్య
4. చిన్నగుంట రామేశ్వరమ్మ ఆంజనేయులు
5. బుడగ జంగం కృష్ణవేణి -- సీతారాములు

అమ్మపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ద్వారా ఐదుగురు కుటుంబాలకు సొంతింటి కల సాకారం కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

పేదల సంక్షేమం, ఆత్మగౌరవంతో కూడిన జీవనం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ఎంతో ఉపయోగకరంగా మారిందని వారు పేర్కొన్నారు.

ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు కాదు.. ఒక కుటుంబానికి భరోసా, ఆత్మగౌరవం, భవిష్యత్తుకు పునాది. ఇందిరమ్మ ఇండ్లతో పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నాం" అని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మాధవి వెంకటేశ్వర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు క్యామ నవనీత రాజు, ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి, పెద్దమందడి మండలాధ్యక్షుడు వెంకటస్వామి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐ. సత్యరెడ్డి, గట్టు యాదవ్, శ్రీనివాసులు, బాలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, గ్రామ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మిషాదిముభారక్.పథకాలపై ప్రభుత్వ నిర్లక్ష్యమును. తీవ్రంగా ఖండిస్తున్నాం. రావులపల్లి.రాంప్రసాద్, మానె.రామకృష్ణ,

**అక్షర కలం / భద్రాచలం**

గతంలోకేసీఆర్.ప్రభుత్వహయాంలో




పేదింటిఆడపిల్లలపెళ్లికిఒకమేనమామ లాగా వారికిఅండగాకల్యాణలక్ష్మి షాదిముభారక్.పథకాలనుప్రవేశపెట్టి రాష్ట్రవ్యాప్తంగా సుమారు ఒక లక్ష కుటుంబలవరకు లబ్ధినిఅందించారు కాంగ్రెస్అధికారంలోకివస్తే కళ్యాణలక్ష్మిపథకంకిందలక్షరూ పాయలనగదుతోపాటుతులంబంగారంఅందిస్తాము అని మహిళలకు మాయమాటలు చెప్పు గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్ నేడు కళ్యాణ లక్ష్మీ,షాది ముభారక్, పథకాలను ఆపివేసి కుట్రచేస్తున్నారు ఇటువంటి నిర్ణయాన్ని దీ=హా పార్టీ భద్రాచలం డివిజన్ కమిటీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నాం అని తక్షణమే కళ్యాణలక్మపథకంద్వారాలబ్ధిదారులకు నగదు సహాయంతో పాటు మీరు ఇచ్చిన హామీ ప్రకారం తులం బంగారం కూడా ఇవ్వాలి అని భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జి రావులపల్లి.రాంప్రసాద్,మరియు మాజీ నియోజకవర్గ ఇంచార్జి మానె. రామకృష్ణ,డిమాండ్ చేశారు

# స్వాతంత్ర దినోత్సవనికి పకడ్బందీగా ఏర్పాట్లు....- మెదక్ ఆర్డీవో రమాదేవి....

**మెదక్, ఆగస్టు 13(అక్షరకలం):**



ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని మెదక్ ఆర్ డి ఓ రమాదేవి అన్నారు. గురువారం పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఏర్పాట్లను పరిశీలించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్న ఏర్పాట్లను ఆర్డీవో పరిశీలించారు. వేడుకలు నిర్వహించనున్న ప్రదేశాన్ని సందర్శించి వేదిక, పరేడ్, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, పార్కింగ్ తదితర ఏర్పాట్లను పరిశీలించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని ఆర్డీవో సూచించారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని, కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్నకుమార్, మున్సిపల్ కమిషనర్ నవీన్ , తాసిల్దార్ లక్ష్మణ్ బాబు సంబంధిత పోలీస్ పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఉపసర్పంచ్ ఆరె రవీందర్.....


**కొల్చారం, ఆగస్టు 13(అక్షర కలం):**




మెదక్ జిల్లా కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామ ఉపసర్పంచ్ అరె రవీందర్ గురువారం నాడుతుక్కాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా స్పోర్ట్స్ డ్రెస్- ఉదారత చాటుకున్న ఉపసర్పంచ్ ఆరే రవీందర్ గత సంవత్సరం విద్యార్థులందరికీ జనవరి 26 నాడు ఆటలు పోటీలు పెట్టి ప్రతి ఒక్కరికి బహుమతులు అందించడం జరిగింది. ఈ సంవత్సరం ఆగస్టు 15 దృష్టిలో పెట్టుకొని తన సొంత డబ్బుతో సుమారు 20000 రూపాయలు గల స్పోర్ట్స్ డ్రెస్ ను ఉచితంగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ ప్రశాంత్, పాఠశాల ప్రధానఉపాధ్యాయుడు గణేష్ , ప్రమీల, వార్డు సభ్యులు గంగయ్య, సుధాకర్ , మమత శ్రీనివాస్ గ్రామ పెద్దలు అంబాజీరావు ,లింగప్ప, మల్లప్ప, సిద్ధప్ప , సిద్దు, మల్లయ్య, టేక్మాల్ మల్లప్ప, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



## కింగ్ కోహ్లీ ఓ మిస్టరీ బౌలర్

ఛేజ్ మాస్టర్, రన్ మెషీన్, టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆయన స్టార్ బ్యాటర్ అని అందరికీ తెలిసిన విషయమే. కానీ ఆస్ట్రేలియా ఆల్ రౌండర్, పంజాబ్ కింగ్స్ స్టార్ క్రికెటర్ మార్కస్ స్టోయినీస్ తన బ్యాక్‌యార్డ్ క్రికెట్ (పరదాల మధ్య సరదాగా ఆడే క్రికెట్) జట్టు కోసం టీమిండియా దిగ్గజం విరాట్ కోహ్లీని ఓ బౌలర్‌గా సెలెక్ట్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. విరాట్ కోహ్లీని ప్రపంచమంతా గొప్ప బ్యాటర్‌గా భావిస్తుంటే.. మార్కస్ స్టోయినీస్ మాత్రం అతడిని బౌలర్‌గా ఎంచుకోవడం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. స్టార్ స్పోర్ట్స్ యూట్యూబ్ ఛానెల్లో మార్కస్ స్టోయినీస్ ఈ ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నాడు. బ్యాక్‌యార్డ్ క్రికెట్లో విరాట్ కోహ్లీ వేసే పార్ట్–టైమ్ బౌలింగ్ అత్యంత విచిత్రంగా, బ్యాటర్లకు అర్థం కాని విధంగా ఉంటుందని స్టోయినీస్ పేర్కొన్నాడు. విరాట్ కోహ్లీ బౌలింగ్ స్టైల్ సాధారణంగా మిగతా బ్యాటర్లకు పెద్దగా పరిచయం ఉండదు కాబట్టి.. కోహ్లీ ఓ మిస్టరీ బౌలర్‌గా ప్రత్యర్థులను బోల్తా కొట్టించగలడని స్టోయినీస్ సరదాగా వివరించాడు. విరాట్ కోహ్లీ తన కెరీర్ ప్రారంభంలో భారత్ తరఫున, ఐపీఎల్ లో ఆర్సీబీ తరఫున అప్పుడప్పుడు బౌలింగ్ చేసేవాడు. విరాట్ కోహ్లీ అంతర్జాతీయంగా టీ20ల్లో 4 వికెట్లు, వన్డేల్లో 5 వికెట్లు పడగొట్టాడు. టెస్టుల్లో మాత్రం విరాట్ కోహ్లీకి వికెట్ దక్కలేదు. ఐపీఎల్‌లో ఆర్సీబీ తరఫున విరాట్ కోహ్లీ ఇప్పటివరకు 4 వికెట్లు తీశాడు. 2016లో గుజరాత్ లయన్స్ జట్టుపై 25 పరుగులిచ్చి 2 వికెట్లు తీయడం కోహ్లీ బెస్ట్ బౌలింగ్ గణాంకాలు కావడం గమనార్హం. చివరగా విరాట్ కోహ్లీ భారత్ తరఫున 2023 వన్డే ప్రపంచ కప్ లో నెదర్లాండ్స్ తో జరిగిన మ్యాచ్ లో బౌలింగ్ చేశాడు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఆ మ్యాచ్‌లో డచ్ కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ ను ఔట్ చేసి దాదాపు 9 ఏళ్ల తర్వాత వన్డేల్లో వికెట్ సాధించాడు. అంతేకాకుండా తన హోమ్ టీమ్ ఢిల్లీ తరఫున ఫస్ట్ క్లాస్ క్రికెట్లో 3 వికెట్లు, లిస్ట్–ఏ క్రికెట్లో 5 వికెట్లు పడగొట్టాడు. టెస్టులు, టీ20ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన విరాట్ కోహ్లీ.. ప్రస్తుతం వన్డేలు, ఐపీఎల్ లో మాత్రమే కొనసాగుతున్నాడు. రాబోయే వెస్టిండీస్ తో స్వదేశంలో జరగబోయే వన్డే సిరీస్ లో విరాట్ కోహ్లీ తిరిగి భారత జట్టు తరఫున మైదానంలోకి దిగే అవకాశాలు ఉన్నాయి.



## వామప్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం..

### భారత్ 6 వికెట్ల తేడాతో శ్రీలంకపై గెలుపు

శ్రీలంక పర్యటన భారత్ ఘనంగా ప్రారంభించింది. రెండు టెస్టుల సిరీస్‌కు సన్నాహకంగా శ్రీలంక ఎలెవన్‌తో జరిగిన మూడు రోజుల వామప్ మ్యాచ్‌లో భారత్ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఆఖరి ఓవర్ వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో టెయిలెండర్ మహమ్మద్ సిరాజ్(15 బంతుల్లో ఫోర్, 4 సిక్సులతో 32 నాటౌట్) అద్వితీయమైన బ్యాటింగ్‌తో చిరస్మరణీయమైన విజయాన్ని అందుకుంది. 207 పరుగుల లక్ష్య ఛేదనలో రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన భారత్ నిర్ణీత 45 ఓవర్లలో 4 వికెట్లకు 214 పరుగులు చేసి గెలుపొందింది. యశస్వి జైస్వాల్(46 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సులతో 61 రిటైర్డ్ హర్ట్) హాఫ్ సెంచరీతో రాణించగా.. శుభ్‌మన్ గిల్(54 బంతుల్లో 7 ఫోర్లతో 44), మహమ్మద్ సిరాజ్(15 బంతుల్లో ఫోర్, 4 సిక్సులతో 32 నాటౌట్) విలువైన పరుగులు చేశారు. శ్రీలంక బౌలర్లలో కేశర నువాంత(2/57) రెండు వికెట్లు తీయగా.. విశ్వ ఫెర్నాండో, రమేష్ మెండీస్ తలో వికెట్ తీసారు. భారత్ విజయానికి ఆఖరి 6 బంతుల్లో 16 పరుగులు అవసరమయ్యాయి. క్రీజులో టెయిలెండర్ మహమ్మద్ సిరాజ్‌తో పాటు సరాన్ష్ జైన్ ఉండటంతో విజయం కష్టమేనని అంతా అనుకున్నారు. కానీ సిరాజ్ అనూహ్యంగా హ్యాట్రిక్ సిక్సులు బాది విజయాన్ని అందించాడు. శ్రీలంక ఎలెవన్ ప్రధాన బౌలర్ కేశర నువాంత్ వేసిన ఆఖరి ఓవర్‌లో వరుసగా మూడు బంతులను సిక్సులు బాది భారత్ విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. ఈ విజయం భారత్ ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసింది. ఈ మూడు రోజుల వామప్ మ్యాచ్ ద్వారా భారత ఆటగాళ్లకు కావాల్సిన ప్రాక్టీస్ లభించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక ఎలెవన్ తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్లకు 363 పరుగులు చేసింది. నిషాన్ ఫెర్నాండో(65 బంతుల్లో 11 ఫోర్లు, సిక్స్‌తో 66), రావిందు రసంతా(143 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 71), కెప్టెన్ సోనాల్ దినుషా(72 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 52) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా(2/64), కుల్దీప్ యాదవ్(2/76), మానవ్ సుతార్(2/33) రెండేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, యువ బౌలర్ సరాన్ష్ జైన్ ఒక్క వికెట్ తీయలేకపోయారు. అనంతర భారత్ తమ తొలి ఇన్నింగ్స్‌ను 90 ఓవర్లలో 6 వికెట్లకు 357 పరుగుల వద్ద డిక్లేర్డ్ చేసింది. దేవదత్ పడిక్కల్(164 బంతుల్లో 18 ఫోర్లతో 142 నాటౌట్) అజేయ సెంచరీతో చెలరేగగా.. రవీంద్ర జడేజా(117 బంతుల్లో 7 ఫోర్లతో 63) హాఫ్ సెంచరీతో రాణించాడు. మానవ్ సుతార్(90 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 41), సరాన్ష్ జైన్(22), గుర్నూర్ బ్రార్(17 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సులతో 36 నాటౌట్) విలువైన పరుగులు చేశారు.శ్రీలంక ఎలెవన్ బౌలర్లలో రమేష్ మెండీస్, అసంక మనోజ్ రెండేసి వికెట్లు తీయగా.. విశ్వ ఫెర్నాండో, కేశర నువాంత తలో వికెట్ తీసారు. శ్రీలంక ఎలెవన్ రెండో ఇన్నింగ్స్‌లో 45 ఓవర్లలో 6 వికెట్లకు 200 పరుగులు చేసి డిక్లేర్ చేసింది. నిషాన్ ఫెర్నాండో(73 బంతుల్లో 10 ఫోర్లతో 63), నిపున్ ధనంజయ(56 బంతుల్లో 5 ఫోర్లతో 46), అంజల బండార(48 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 35) టాప్ స్కోరర్లుగా నిలిచారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# సినిమా

CINEMA



## ఇంద్రపుత్రగా కిరణ్ అబ్బవరం

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకెళ్తున్నారు. ఇటీవల ఆయన నటించిన 'చెన్నై లవ్ స్టోరీ' ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి రెస్పాన్స్ అందుకోవడంతో పాటు బాక్సాఫీస్ వద్ద కూడా సత్తా చాటుతోంది. ఈ సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్న కిరణ్.. మరోవైపు భారీ స్థాయిలో తెరకెక్కనున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్‌కు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే కిరణ్ అబ్బవరం ప్రముఖ నిర్మాత ప్రేరణ అరోరా, జీ స్టూడియోస్ భాగస్వామ్యంతో ఓ భారీ బ్జడెట్ మైథలాజికల్ సినిమాలో నటించబోతున్నట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన కీలక వివరాలను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రతిష్ఠాత్మక చిత్రానికి 'ఇంద్రపుత్ర' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. టైటిల్‌ను అధికారికంగా ప్రకటిస్తూ చిత్ర బృందం ఆసక్తిని పెంచింది. పేరు చూస్తేనే ఇది పురాణ, ఇతిహాస నేపథ్యంతో రూపొందనున్న భారీ చిత్రమనే విషయం స్పష్టమవుతోంది. ఈ సినిమాతో శ్రీకాంత్ పుప్పాల దర్శకుడిగా పరిచయం కానున్నారు. ఆయన గతంలో 'కాంతార చాప్టర్ 1' చిత్రానికి ఫస్ట్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశారు. ఆ అనుభవాన్ని ఇప్పుడు తన తొలి దర్శకత్వ చిత్రానికి ఉపయోగించుకోనున్నారు. భారీ విజువల్స్, పురాణ నేపథ్యం, విభిన్నమైన కథాంశంతో ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో రూపొందించేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. 'ఇంద్రపుత్ర' రెగ్యులర్ షూటింగ్‌ను అక్టోబర్‌లో ప్రారంభించనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. భారీ బడ్జెట్‌తో తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్‌ను పలు భాషల్లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ఎ÷–లాన్ చేస్తున్నారు. ఈ సినిమా కేవలం ఒక కథతో ముగిసిపోయే ప్రాజెక్ట్ కాదని తెలుస్తోంది. మేకర్స్ రూపొందించనున్న మైథలాజికల్ యూనివర్స్‌లో 'ఇంద్రపుత్ర' మొదటి అధ్యాయంగా ఉండబోతున్నట్లు సమాచారం. దీంతో ఈ సినిమా తర్వాత ఇదే ప్రపంచంలో మరిన్ని కథలు, పాత్రలతో సినిమాలు తెరకెక్కించే అవకాశం ఉంది. ఈ చిత్రాన్ని ప్రేరణ అరోరా, జీ స్టూడియోస్‌తో కలిసి నిర్మాణ బృందం భారీ స్థాయిలో రూపొందిస్తోంది. కీర్తన్ సహ నిర్మాతగా వ్యవహరించనున్నారు. ప్రస్తుతం కథ, ప్రీ–ప్రొడక్షన్ పనులను పూర్తి చేసే దిశగా చిత్ర బృందం ముందుకు సాగుతోంది.



## వారణాసి హన్మంతుడిగా రామ్‌చరణ్ ?

దర్శకధీరుడు రాజమౌళి, సూపర్‌స్టార్ మహేశ్‌బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్ఠాత్మక చిత్రం 'వారణాసి'. 'ఆర్‌ఆర్‌ఆర్'తో అంతర్జాతీయ స్థాయిలో సంచలనం సృష్టించిన తర్వాత రాజమౌళి రూపొందిస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. అందుకు తగ్గట్టుగానే సినిమా నుంచి వస్తున్న ప్రతి అప్డేట్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఇప్పుడు ఈ చిత్రానికి సంబంధించి ఓ ఆసక్తికరమైన మల్టీస్టారర్ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. మహేశ్‌బాబు కెరీర్‌లో 29వ చిత్రంగా రూపొందుతున్న 'వారణాసి'లో గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## అభిమానికి చిరంజీవి అభినందనలు

మెగాస్టార్ చిరంజీవికి తన అభిమానులంటే ఎంతటి ప్రేమో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అభిమానులనే తన కుటుంబంగా భావించే ఆయన.. అవకాశం వచ్చిన ప్రతిసారీ వారి పట్ల తనకున్న ఆప్యాయతను చాటుకుంటూనే ఉంటారు. తాజాగా 'మెగా 158' షూటింగ్ సెట్స్‌లో జరిగిన ఓ అరుదైన, హృదయాన్ని హత్తుకునే సంఘటన ఇప్పుడు సినీ వర్గాల్లో, సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. 'మెగా 158' షూటింగ్ సమయంలో కెమెరా విభాగంలో పనిచేస్తున్న నివాస్ అనే టెక్నీషియన్ మెగాస్టార్ చిరంజీవి దృష్టిని ఆకర్షించాడు. ఆయన పనితీరును గమనించిన చిరంజీవి.. నివాస్‌తో సరదాగా మాట్లాడారు. ఈ సందర్భంగా అతడి వ్యక్తిగత విషయాలను అడిగి తెలుసుకున్నారు. అప్పుడు నివాస్ తాను రామ్ చరణ్‌కు వీరాభిమానినని చెప్పడంతో పాటు.. చరణ్‌పై ఉన్న అభిమానంతో తన కుమారుడికి 'జస్వంత్ రామ్ చరణ్' అనే పేరు పెట్టినట్లు చిరంజీవికి తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మెగాస్టార్ ఎంతో సంతోషించడమే కాకుండా.. తన కుటుంబంపై ఓ సాధారణ టెక్నీషియన్ చూపిస్తున్న అభిమానానికి భావోద్వేగానికి గురైనట్లు తెలుస్తోంది. అంతటితో ఆగకుండా చిరంజీవి నివాస్ కుటుంబాన్ని తన ఇంటికి ప్రత్యేకంగా ఆహ్వానించారు. మెగాస్టార్ నుంచి వచ్చిన ఈ ఆహ్వానం ఆ కుటుంబానికి ఊహించని ఆనందాన్ని కలిగించింది. చిరంజీవి ఆహ్వానం మేరకు నివాస్ తన కుటుంబంతో కలిసి ఆయన ఇంటికి వెళ్లారు. అక్కడ వారికి మరో మధురమైన సర్‌ప్రైజ్ ఎదురైంది. మెగాస్టార్‌తో పాటు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కూడా నివాస్ కుటుంబ సభ్యులతో కొంత సమయం గడిపారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ఏసీబీకి చిక్కిన బీర్‌పూర్ ఆర్ఐ రాహుల్



జగిత్యాల ఆగస్ట్ 13 (అక్షర కలం)

జిల్లా బీర్‌పూర్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) రాహుల్ ఏసీబీ అధికారులకు చిక్కారు ఓ పని నిమిత్తం 30,000 లంచం డిమాండ్ చేయడంతో బాధితురాలు ఏసీబీని ఆశ్రయించింది దీంతో అధికారులు వ్యూహాత్మకంగా దాడి చేసి ఆర్ఐని అదుపులోకి తీసుకున్నరు ఆయన వద్ద నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బీర్‌పూర్ రెవెన్యూ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదలు నిర్వహిస్తున్నారు. పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడించాల్సి ఉంది....

# పి ఆర్ సిను వెంటనే ప్రకటించాలంటే ఎమ్మార్వో కు వినతి



అక్షర కలం : చిట్యాల

పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలని, పెండింగ్ డీఏలు విడుదల చేయడంతో పాటు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీఎస్‌యూటీఎఫ్ చిట్యాల మండల శాఖ ఆధ్వర్యంలో 29 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మండల తహసీల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఏషమల్ల నాగయ్య మాట్లాడుతూ రెండేళ్లుగా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కాకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే తీవ్రస్థాయిలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కోశాధికారి తోట చంద్రశేఖర్ సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బడుగు అరుణ, రాష్ట్ర కమిటీ సభ్యులు, మండల నాయకులు పాల్గొన్నారు.

# శివనేనిగూడెం వాసి రుద్రవరం సునీల్‌కు డాక్టరేట్



అక్షర కలం : చిట్యాల

నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం గ్రామానికి చెందిన రుద్రవరం సునీల్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ డాక్టరేట్ పొందారు. సోషల్ వర్క్ విభాగంలో ప్రొఫెసర్ ఎస్.ఎఫ్. చంద్రశేఖర్ సూపర్‌వైజర్‌గా, ప్రొఫెసర్ చింత గణేష్ జాయింట్ సూపర్‌వైజర్‌గా వ్యవహరించారు. నల్గొండ జిల్లాలో షెడ్యూల్డ్ కులాలపై ఇందిరా క్రాంతి పథం ప్రభావంపై పరిశోధన చేసినందుకు ఈ డాక్టరేట్ లభించింది. డాక్టరేట్‌ను తన తల్లిదండ్రులు చంద్రయ్య, యాదమ్మలకు అంకితం చేస్తున్నట్లు సునీల్ తెలిపారు. చిన్నతనంలో శివనేనిగూడెం నుంచి చిట్యాల ప్రభుత్వ పాఠశాలకు రోజూ సుమారు 6 కిలోమీటర్లు నడిచి వెళ్లేవాడినని గుర్తుచేశారు. విద్యార్థి ఉద్యమాల్లో పాల్గొంటూనే చదువును కొనసాగించానని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాధించే వరకు వెనుకడుగు వేయవద్దని విద్యార్థులకు సూచించారు. సునీల్‌ను ప్రొఫెసర్లు, పరిశోధక విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు అభినందించారు.

## బునాదిగాని కాలువ నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే కుంభం

అక్షరకలం బిబినగర్

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం మక్త అనంతారం వద్ద పునర్నిర్మించిన బునాదిగాని కాలువ నీటిని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్తగా చేపట్టిన బాక్స్ కల్వర్టుల నిర్మాణం పూర్తికావడంతో కాలువలో నీటి ప్రవాహానికి ఉన్న అడ్డంకులు తొలగిపోయాయని తెలిపారు. దీనివల్ల ఆయకట్టు రైతులకు సాగునీటి ఇబ్బందులు తప్పుతాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, విడుదల చేసిన నీరు చివరి ఆయకట్టు వరకు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ?ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పొట్టోల శ్యామ్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, వైస్ చైర్మన్ వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, ఇరిగేషన్ ఈఈ శైలేందర్, డిఈ లావణ్య, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



# వరి వేసి నష్టపోవద్దు

ఆరుతడి పంటలతో లాభాలు పొందండి

రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి అవగాహన కల్పించాలి

వ్యవసాయ అధికారులకు కలెక్టర్ ఆదేశం

తిప్పర్తి మండలంలో క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ చంద్రశేఖర్

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

ఈ ఖరీఫ్ సీజన్ సమయం ముగిసినందున జిల్లాలోని రైతులు ఎట్టి పరిస్థితులలో వరి వేయవద్దని, వరి వేస్తే నష్టపోవాల్సి వస్తుందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. వ్యవసాయ అధికారులు మరోసారి క్షేత్రస్థాయిలో ప్రతి రైతు పొలం వద్దకు వెళ్లి రైతులు వరి వేయకుండా అవగాహన కల్పించాలన్నారు. వరి పంట వేసేందుకు పెట్టే పెట్టుబడి, నీటి లభ్యత, వర్షాలు, భూగర్భ జలాలు, కూలీల పెట్టుబడి అన్నింటిని రైతులకు వివరించి చెప్పి వరి పంట జోలికి వెళ్లకుండా ఆరుతడి పంటలు వేసుకునేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రం శివారులో వరి సాగుకు భూములు సిద్ధం చేసుకుంటున్న రైతులు మోహన్, పరశురాం, ఖాదర్ తదితరులతో మాట్లాడారు. వరి పంటకు సాగునీటి అవకాశాలే లేవని, అలాంటప్పుడు వరి ఎందుకు వేస్తున్నారని జిల్లా కలెక్టర్ ప్రశ్నించారు. బలవంతంగా వరి సాగు చేస్తే నష్ట పోవలసి వస్తుందని రైతులతో చెప్పారు. ఆరతడి పంటలు వేసుకుంటే నష్టం లేకుండా, ఆదాయం వస్తుందని తెలియజేస్తూ

**ఆరుతడి పంటలపై అవగాహన కల్పించారు.**

ఎల్ నినో ప్రభావం వల్ల ఈ సంవత్సరం వర్షాలు కురిసే అవకాశం లేదని, వచ్చే ఖరీఫ్ సీజన్ వరకు వర్షాలు కురిసే అవకాశం లేనందున ప్రస్తుతం వరి వేసుకునేందుకు పరిస్థితులు అనుకూలంగా లేవని, అంతేకాక ప్రాజెక్టుల నుండి కూడా సాగునీరు వచ్చే అవకాశం లేదని, శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల నుండి కూడా సాగునీరు రాదని, వర్షం లేకపోవడం, ప్రాజెక్టుల ద్వారా సాగునీరు



లేకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లలో నీరు తగ్గిపోయిందని తెలిపారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని రైతులు వరి పంట వేసుకోవద్దని, అనవసరంగా ఇబ్బందులు పడవద్దని అన్నారు. వరి పంట వేసుకున్నట్లయితే మధ్యలోనే పంట ఎండిపోతుందని, ఇదివరకే చాలా చోట్ల బోర్లలో తక్కువ నీరు వస్తున్నదని,వరి పైన పెట్టిన పెట్టుబడి కూడా రైతుకు గిట్టుబాటు కాదని ,వరి పంట స్థానంలో ఆరుతడి పంటలు వేసుకోవాలని, సెప్టెంబర్ చివరివరకే ఆరుతడి పంటలు వేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. తిప్పర్తి మండల కేంద్రం శివారులో చౌడు భూముల్లో రైతులు వరి పంటకు సిద్ధం చేయడాన్ని గమనించిన కలెక్టర్ చౌడు భూముల్లో మినుములు, పెసర వంటి పంటలు వేసుకోవాలని, మినుము, పెసర పంటలకు పెట్టుబడి తక్కువని, ఎకరాకు 8000 చొప్పున ఆదాయం వస్తుందని, అదే వరి పంటకు పెట్టుబడి ఎక్కువని, పొరపాటున నీళ్లు లేక, వర్షం రాక పెట్టిన పెట్టుబడి కూడా రాక రైతు అప్పుల పాలు కావాల్సి వస్తుందని అన్నారు. చవుడు భూములలో జిప్సం వేసుకున్నట్లయితే మినుము, పెసర పంటల లాంటివి సులభంగా తీసుకోవచ్చని, అంతేకాక చౌడు నెలల్లో రేగు, కూరగాయలు, ఇతర ఉద్యాన పంటలు కూడా వేసుకునేందుకు అవకాశం ఉందని, ఈ దిశగా రైతులు ఆలోచించి ఆరుతడి పంటలు ,ఉద్యాన పంటలు వేసుకునేలా చూడాల్సిందిగా ఆయన వ్యవసాయ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ అధికారులు వారి పరిధిలోని ప్రతి రైతు ను ప్రత్యక్షంగా కలిసి పంట వివరాలను తెలుసుకొని వరి పంట సాగు చేయవద్దని, వరి పంట సాగు చేయడం వల్ల కలిగే నష్టాలను లెక్కలతో సహా వివరించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. రైతులు యూరియా గురించి జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ అన్ని షాపులలో యూరియా దొరికే విధంగా అవకాశం కల్పించాలని, యాప్ ద్వారా యూరియా బుక్ చేయడం వల్ల వెంటనే స్టాకు అయిపోతున్నదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు జిల్లా కలెక్టర్ స్పందిస్తూ యూరియా ఇండెంట్ పంపాల్సిందిగా జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ ను ఆదేశించారు. వ్యవసాయ సహాయ సంచాలకులు విజయేందర్ రెడ్డి, సన్నీ రాజ్, గిరిరాజు, ఏవో శ్రీనివాస్, ఏ ఈ ఓ సంతోషి, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# స్కాలర్‌షిప్‌లు ఇవ్వరా.?

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో 10814 కోట్లు

ప్రభుత్వం స్పందించకుంటే కాంగ్రెస్ నాయకులను రోడ్లపై తిరగనివ్వం

విద్యార్థి లోకంతో హోరెత్తిన నల్గొండ కలెక్టరేట్

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉధృతంగా ముట్టడి!

చదువులకు లేవు కానీ.. పబ్లిసిటీకి కోట్ల నిధులా?

రాష్ట్ర కార్యదర్శి నాగరాజు నిలదీత

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు



గురువారం నల్గొండ జిల్లా కలెక్టరేట్ ముట్టడి ఆందోళనలతో హోరెత్తింది. వేలాది మంది విద్యార్థులు వీధుల్లోకి వచ్చి నినాదాలతో తమ నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమాల్లో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు పాల్గొని మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

**చదువులకు లేని నిధులు.. ప్రచారాలకు ఉన్నాయా?**

విద్యార్థుల ఫీజులు చెల్లించడానికి నిధులు లేవని చెబుతున్న ప్రభుత్వం, ప్రచార కార్యక్రమాలకు, ఎన్నికల పత్రికా-టీవీ ప్రకటనలకు కోట్ల రూపాయలు ఎలా ఖర్చు చేస్తోందని నాగరాజు సూటిగా ప్రశ్నించారు. ఇది విద్యార్థుల చదువుల పట్ల ప్రభుత్వ ప్రాధాన్యతను స్పష్టం చేస్తోందన్నారు. రాష్ట్రంలో వేలాది మంది పేద, మధ్యతరగతి విద్యార్థుల విద్య స్కాలర్‌షిప్స్‌పైనే ఆధారపడి ఉందనే విషయాన్ని ప్రభుత్వం విస్మరించిందని దుయ్యబట్టారు. సంవత్సరాల తరబడి ఫీజు బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో, ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్నాయని, దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఫీజు బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను రోడ్లపై తిరగనివ్వం. సమస్య తీరే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాంమని హెచ్చరించారు. కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో విద్యార్థి, యువజన సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్‌లతో పాటు సైదా నాయక్, బుడిగ వెంకటేష్, కోరే రమేష్, రవీందర్, కిరణ్, జగన్, ప్రణీత్, ఆదిల్, నవదీప్, ఝాన్సీ, లోహిత్, వర్షిత్, సాయి, హరీష్, చంటి, జయరాం, పరమేష్, వేణు చారి, మహేష్ తదితరులు ఈ ఆందోళనలకు నేతృత్వం వహించారు.

# సమస్యలు పరిష్కరించకుంటే అసెంబ్లీ ముట్టడికి వెనుకాడం

-- ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ( హెచ్చరిక

అక్షరకలం నాంపల్లి

ఉపాధ్యాయుల పిఆర్సి, సిపిఎస్, తదితర సుదీర్ఘ సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ( యు ఎస్ పి సి ) ఆధ్వర్యంలో చేపట్టిన నాలుగు దశల ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా, రెండవ దశలో నాంపల్లి తాసిల్దార్ ద్వారా ముఖ్యమంత్రి గారికి వినతిపత్రం సమర్పించారు. ?ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ నాంపల్లి మండల శాఖ అధ్యక్షులు జింకల సత్యనారాయణ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యమంలో భాగంగా తదుపరి దశల పోరాట ప్రణాళికను ఆయన వివరించారు. 3వ దశ లో ఈనెల 19న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మహా ధర్నా. ?4వ దశ లో 29న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద భారీ ధర్నా కార్యక్రమం. ఇంతటి ఆందోళనల తర్వాత కూడా ప్రభుత్వం స్పందించకుండా తాత్సారం చేస్తే, ఉపాధ్యాయుల ఆక్రోశాన్ని చూపించేందుకు అసెంబ్లీ ముట్టడికి కూడా వెనుకాడబోం అని ప్రభుత్వంను హెచ్చరించారు. ?ఈ కార్యక్రమంలో యు ఎస్ పి సి సంఘ బాధ్యులు వెంకన్న, శ్రావణ్, దీవంత, వెంకటేశ్వర్లు, యాదయ్య, శంకరయ్య, వెంకటయ్య, వెంకటరమణ, రాంభూపాల్ రెడ్డి, సంపత్, విజయ సారధి, శ్రీనివాస్, వేణు కుమార్ తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.




# చింతపల్లి సమగ్రాభివృద్ధికి శ్రమించాలి --- ఎమ్మెల్యే బాలు నాయక్

అక్షరకలం దేవరకొండ

చింతపల్లి మండలాన్ని అన్ని రంగాల్లో ప్రగతి పథంలో నిలిపేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పిలుపునిచ్చారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వివిధ శాఖల మండల స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామాల్లో తాగునీరు, సీసీ రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రెవెన్యూ శాఖ అధికారులు రైతుల భూ సమస్యలను సకాలంలో పరిష్కరించాలని, వ్యవసాయ శాఖ ద్వారా విత్తనాలు, ఎరువులు సకాలంలో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పంచాయతీరాజ్, ఉపాధి హామీ పథకాల ద్వారా గ్రామాభివృద్ధి పనులను వేగవంతం చేసి, ఎక్కువ మంది కూలీలకు ఉపాధి కల్పించాలని సూచించారు. పాఠశాలల్లో నాణ్యమైన విద్య, వసతులు కల్పించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉంచాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పేదలు, రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు బాధ్యతగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు-సంజీవరెడ్డి, డిఎల్పిఓ, ఎంపీడీవో, తహసీల్దార్, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# భార్యాభర్తల గొడవల మధ్య నలిగిపోతున్న బాల్యం

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13:**





భార్యాభర్తల మధ్య చిన్నచిన్న అభిప్రాయ భేదాలు సహజమే. కానీ అవే తరచూ గొడవలుగా మారి, ఇంట్లో ప్రశాంతతను దూరం చేస్తే దాని ప్రభావం కేవలం దంపతులకే పరిమితం కాదు. ముఖ్యంగా పిల్లల మనసులపై ఆ ప్రభావం తీవ్రంగా పడుతుంది. చిత్రంలో కనిపిస్తున్న దృశ్యం ఇదే వాస్తవాన్ని కళ్లకు కట్టినట్లు చూపిస్తోంది. తల్లిదండ్రులు ఒకరిపై ఒకరు కోపంతో అరుచుకుంటూ, నిందించుకుంటుండగా పక్కనే ఉన్న పిల్లలు భయంతో, బాధతో కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. తల్లిదండ్రుల మధ్య జరుగుతున్న ప్రతి గొడవ పిల్లల మనసులో ఒక ముద్ర వేస్తుంది. ఇంట్లో తరచూ గొడవలు జరిగే వాతావరణంలో పెరిగే పిల్లల్లో భయం, ఆందోళన, ఒంటరితనం, చదువుపై ఆసక్తి తగ్గడం వంటి సమస్యలు కనిపించే అవకాశం ఉంది. తల్లిదండ్రులే తమకు భద్రత అని భావించే వయసులో, వారినే కోపంతో ఒకరిపై ఒకరు అరుచుకోవడం పిల్లలకు తీవ్ర మానసిక ఒత్తిడిని కలిగిస్తుంది. దాంపత్య జీవితంలో సమస్యలు వచ్చినప్పుడు పిల్లల ముందు గొడవపడటం కంటే, ప్రశాంతంగా మాట్లాడుకుని పరిష్కారం వెతకడం మంచిది. సమస్య పెద్దదైతే కుటుంబ పెద్దలు, కౌన్సిలర్లు లేదా నిపుణుల సహాయం తీసుకోవచ్చు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులు తమ మాటలు, ప్రవర్తనపై నియంత్రణ కలిగి ఉండాలి. భార్యాభర్తల మధ్య గొడవ కొన్ని నిమిషాలే కావచ్చు... కానీ ఆ గొడవను చూసిన పిల్లల మనసులో మిగిలే బాధ ఎన్నో సంవత్సరాలు ఉండవచ్చు. పిల్లలకు ఆస్తులు మాత్రమే కాదు... ప్రశాంతమైన కుటుంబ వాతావరణాన్ని కూడా వారసత్వంగా ఇవ్వాలి.

**సఖ్యత సెంటర్ ఫ్యామిలీ కౌన్సిలర్ అండ్ అడ్వకేట్ రాజలింగు మోతే**

## ఆర్ఎంపి, వాత్సల్య ఆసుపత్రి యజమాన్యం పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వినతి



**అక్షర కలం/ కొనిజర్ల**

కొణిజర్ల మండలం బస్వాపురం గ్రామానికి చెందిన 16 సం,, చల్లా హేమశ్రీ అనే బాలిక ఈనెల 8వ తేదీన ఆర్ఎంపీ వైద్యుడు మరియు వాత్సల్య ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలు కోల్పోయింది.. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి ఆమె కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఖమ్మం కలెక్టర్ దివాకర్ కి వినతి పత్రం ఇచ్చిన కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు..

## 2లక్ష 50వేలు రూపాయల లెటర్ ను అందజేసిన ఎమ్మెల్యే

**గద్వాల్ అక్షర కలం ప్రతినిధి**



ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల టౌన్ 28వ వార్డ్ షేరెల్లి వీధీ చెందిన సత్యమ్మ ఖ/శీ లక్ష్మన్న మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 2లక్ష 50వేలు రూపాయల రూజ లెటర్ ను గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగి నది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోవిందు, మాజీ ఎంపీపీ రాజారెడ్డి, జిల్లా సీనియర్ నాయకు లు బండ్ల రాజశేఖర్ రెడ్డి నాయకులు వినోద్, షాషా, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ మండల అధ్యక్షుడిగా మేడి రాజు



**మందమర్రి, ఆగస్టు 13 అక్షర కలం:**

మండల బీసీ, ఎస్సీ, ఎస్టీ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడిగా మేడి రాజు నియమితులయ్యారు. గురువారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ అధ్యక్షులు తోట్ల రాఘవేంద్ర ముదిరాజ్ మేడి.రాజుకు జేఏసీ కండువా కప్పి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన నియమితులైన మండల అధ్యక్షుడు మేడి రాజు మాట్లాడుతూ, తనపై నమ్మకంతో మండల అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు తోట్ల రాఘవేంద్ర ముదిరాజ్‌కు, మంచిర్యాల జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జేఏసీ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ విశారదన్ మహారాజ్ మార్గదర్శకత్వంలో మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేస్తానన్నారు. మండల పరిధిలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రజలు, యువత, కార్మికులను ఐక్యం చేసి వారి హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం కృషి చేస్తానని తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, బహుజనుల హక్కుల పరిరక్షణ కోసం జేఏసీ ఆధ్వర్యంలో నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి జేఏసీ నాయకులు, కార్యకర్తలు నూతన మండల అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మేడి రాజుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవిలో ఎస్సీ/ఎస్టీ వర్గాలకు అవకాశం కల్పించాలి

**గద్వాల టౌన్ అక్షరకలం:**



జోగులాంబ గద్వాల జిల్లాలో జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ (డీపీపీ) పదవికి ఎస్సీ/ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన అర్హత, అనుభవం కలిగిన న్యాయవాదులను నియమించేందుకు చర్యలు తీసుకోవాలని జోగులాంబ గద్వాల జిల్లా ఎస్సీ/ఎస్టీ అడ్వకేట్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌లకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, జిల్లా ఏర్పడినప్పటి నుంచి అలాగే గత సుమారు 50 ఏళ్లుగా జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవికి ఎస్సీ/ఎస్టీ వర్గాలకు చెందిన అర్హత కలిగిన న్యాయవాదులకు అవకాశం దక్కలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ వర్గాలకు చెందిన అనేక మంది న్యాయవాదులు న్యాయవాద వృత్తిలో విశేష అనుభవం కలిగి ఉన్నప్పటికీ తగిన ప్రాతినిధ్యం కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవి అత్యంత కీలకమైన బాధ్యతతో కూడుకున్నదని, సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా సామాజిక న్యాయం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎస్సీ/ఎస్టీ వర్గాలకు చెందిన అర్హత, అనుభవం కలిగిన న్యాయవాదుల్లో ఒకరిని ఈ పదవికి నియమించాలని కోరారు.

## రోడ్డుపై గుంతలు... వెళ్లేదేలా



**వీణవంక, ఆగస్టు 13 ( అక్షర కలం ):**

వీణవంక మండలం బేతిగల్ నుంచి ఆముదాలపల్లికి వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి చినుకు పడినా రోడ్డుపై ఉన్న గుంతల్లోకి భారీగా నీరు చేరి బురదమయంగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ?ఈ రహదారి గుండా నిత్యం ప్రయాణికులు, వాహనదారులు కేశవపట్నం మరియు కరీంనగర్ కు వెళ్తుంటారు. రోడ్డు అధ్వానంగా తయారవ్వడంతో ప్రయాణం తీవ్ర నరకప్రాయంగా మారిందని, రాత్రి వేళల్లో ఈ గుంతలు కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నామని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. వర్షం వస్తే ఈ రోడ్డుపై వెళ్లడమే కష్టంగా మారుతోంది. ఇకనైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి ప్రయాణికులు వాహనదారులు కోరుతున్నారు

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరేయాలి

**గద్వాల టౌన్, అక్షరకలం:**



దేశభక్తి స్ఫూర్తిని ప్రతి ఇంటికి చేర్చడమే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం లక్ష్యమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు తెలిపారు. గురువారం గద్వాల పట్టణంలోని డీకే బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా శు క్రవారం మధ్యాహ్నం 3 గంటలకు గద్వాల పట్టణంలోని ఎంఏఎల్‌డీ కాలేజీ సమీపం నుంచి తిరంగా ర్యాలీ ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డి.కె. అరుణమ్మ ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని ఆయన పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం, జాతీయ జెండా ఔన్నత్యాన్ని కాపాడటం ప్రతి భారతీయుడి బాధ్యత అని పేర్కొన్నారు. బీజేపీ నాయకులు, మేధావులు, న్యాయవాదులు, వైద్యులు, విద్యార్థులు, ప్రైవేట్ మరియు ప్రభుత్వ ఉద్యోగులు, కుల సంఘాల ప్రతినిధులు, యూనియన్ నాయకులు, రిటైర్డ్ ఉద్యోగులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బండల వెంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శులు రవి కుమార్ ఎక్బోటే, శ్యామ్‌రావు, హర్ ఘర్ తిరంగా జిల్లా కన్వీనర్ మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి, జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్, బీజేవైఎం నాయకుడు గాంజా సాయి పాల్గొన్నారు.

## కరీంనగర్ డైరీ పాలకేంద్రంలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అనూష తనిఖీలు



**జగిత్యాల ఆగస్ట్ 13 (అక్షర కలం)**

జగిత్యాల పట్టణంలోని కరీంనగర్ డైరీ పాలకేంద్రంలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అనూష ఆధ్వర్యంలో అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సుమారు 600 ఐస్‌క్రీములు నాణ్యతలో లోపాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. సదరు ఐస్‌క్రీములపై ఏప్రిల్ నెల తయారీ తేదీ ఉండగా, తయారీ తేదీ నుంచి ఆరు నెలల గడువు ఉన్నట్లు లేబుల్స్‌పై పేర్కొన్నట్లు అధికారులు గుర్తించారు. అయితే ఫ్రిడ్జ్‌లో సరైన కూలింగ్ ఉన్నప్పటికీ ఐస్‌క్రీములు మెల్టింగ్ అవుతూ, వాటి నుంచి స్వల్పంగా దుర్వాసన వస్తున్నట్లు గుర్తించారు. దీంతో ఐస్‌క్రీముల నాణ్యతపై అనుమానాలు వ్యక్తం చేసిన ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అనూష.. వాటిని విక్రయించకుండా డిస్కార్డ్ చేయాలని ఆదేశించారు. నిర్వాహకులు రిటర్న్ పంపిస్తామని చెప్పినప్పటికీ, తిరిగి విక్రయించే అవకాశం ఉందన్న అనుమానంతో అధికారులు వాటిని డిస్కార్డ్ చేశారు. కాగా, గతంలో కూడా కరీంనగర్ డైరీ పాలకేంద్రంపై ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అనూష తనిఖీలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలనే ఉద్దేశంతో తనిఖీలు కొనసాగిస్తున్నామని అధికారులు పేర్కొన్నారు.

## బానోత్ నవీన్ కుటుంబానికి న్యాయం చేయాలి: జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ వినతి

**అక్షర కలం/ ఖమ్మం ఉమ్మడి బ్యూరో:**



బూర్గంపాడు మండలం లో అక్రమ వేటగాళ్లు ఏర్పాటు చేసిన విద్యుత్ కరెంటు ఉచ్చులో మృతి చెందిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బానోత్ నవీన్ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ గురువారం జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ సభ్యులు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మణుగూరు మండలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. విధి నిర్వహణలో భాగంగా అటవీ ప్రాంతానికి వెళ్లిన బానోత్ నవీన్ అక్రమ వేటగాళ్లు ఏర్పాటు చేసిన కరెంటు ఉచ్చుకు గురై మృతి చెందారని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. నవీన్ కుటుంబానికి ప్రభుత్వం నుంచి తగిన ఆర్థిక సహాయం, కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే అక్రమంగా విద్యుత్ ఉచ్చులు ఏర్పాటు చేస్తున్న వేటగాళ్లపై కఠిన చర్యలు తీసుకుని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అటవీ సిబ్బందికి రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ సభ్యులు టి. శోభన్, పి. ఎర్రయ్య, జి. బాబురావు, శరన్, మదన్ లాల్ పాల్గొన్నారు.

## కొల్చారం ఎంపీడీవో కార్యాలయంలో డ్రగ్స్ పై అవగాహన....

- డ్రగ్స్‌కు దూరంగా..

భవిష్యత్తుకు బాటగా....

- ఎంపీడీవో రఫిక్ ఉన్నిస్సా బేగం....

**కొల్చారం, ఆగస్టు 13(అక్షర కలం):**

కొల్చారం మండల పరిధిలోని గురువారం నాడు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణ సంస్కృతిక సారధి కల్చరల్ టీం ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యం, ఏలినో, మానవ సంబంధాల, గంజాయి డ్రగ్స్, పరిసరాల పరిశుభ్రత రోడ్డు భద్రత, వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలను పాటించవలసిన అంశాల గురించి కళా ప్రదర్శన నిర్వహించిన కళ బృందం సభ్యులు కొల్చారం ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా ఆధ్వర్యంలో అవగాహన కల్పించిన కళా బృందం టీం సభ్యులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణతో పాటు మహిళలు, బాలికల భద్రతకు పోలీసు శాఖ ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్‌కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకుల విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. ఓటీపీ, పిన్, సీవీవీ, బ్యాంకు ఖాతా వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దనిసూచించారు. మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయం, యువత డ్రగ్స్‌కు దూరంగాఉండాలని సూచించారు. మరియు ముఖ్యంగా మహిళలు, బాలికల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. వివిధ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళలు, విద్యార్థినుల్లో చైతన్యం కల్పిస్తున్నామని చెప్పారు. మహిళలు, బాలికలు ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా పోలీసులనుసంప్రదించాలని సూచించిన కళ బృందం సభ్యులు ఈ కార్యక్రమంలో కొల్చారం ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా కళాకారులు టీం లీడర్ కలంజలి రాజేష్, ముదిగొండ నర్సింలు, విరపత్తిని వెంకటేష్, యం భార్గవి, సడిమెల రాజమణి, నీరటి రవీందర్, ఎరుపుల నరసయ్య, ఎల్లయ్య, కొల్చారం మండలం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సామ్రాజ్యవాదానికి సింహ స్వప్నం ఫైడల్ కాస్ట్రో - సిపిఎం మండల కార్యదర్శి "కే నరేంద్ర"

**అక్షర కలం/ సింగరేణి :**

సింగరేణి:సామ్రాజ్యవాదం దాదాపు 600 సార్లకు పైగా మట్టు పెట్టాలని ప్రయత్నించి కొనగోటిని కూడా తాకలేని అమెరికన్ సామ్రాజ్యవాద సింహ స్వప్నం ఫైడల్ కాస్ట్రో అని సిపిఎం సింగరేణి మండల కార్యదర్శి కే నరేంద్ర అన్నారు. గురువారం సోషలిస్ట్ క్యూబా విప్లవ నిర్మాత, సామ్రాజ్యవాదుల పాలిట సింహాసనం ఫైనల్ కాస్ట్రో శతజయంతి కార్యక్రమాన్ని సిపిఎం సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు ముక్క సీతారాములు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కె నరేంద్ర మాట్లాడుతూ సోషలిస్ట్ పోలో ఎర్రజెండా రాజ్యాన్ని



కూల్చాలని పదిమందికి పైగా అమెరికన్ అధ్యక్షులు ప్రయత్నించి విఫలమయ్యారని చివరకు కాస్ట్రోను అంతమొందిస్తే తప్ప సోషలిజాన్ని కూల్చలేమని అనేక ప్రతిఘాత చర్యలకు పాల్పడి అంతర్యుద్ధాలను సృష్టించి ఏమీ చేయలేక తోక ముడిచారని దానికి కారణం ఫైడల్ కాస్ట్రో నాయకత్వం మరియు ప్రపంచ ప్రజల మద్దతు కారణంగానే ఇది సాధ్యమైందని క్యూబా మాకు పెరటి దొడ్డి కేవలం 90 మైళ్ల దూరంలోనే ఉంది అని అమెరికన్ సామ్రాజ్యవాదం బెదిరిస్తే క్యూబాకు అమెరికా కూడా అంతే దూరంలో ఉందని సవాలు విసిరిన కాస్ట్రో ధైర్యానికి నేడు అమెరికన్ ట్రంప్ ముందు మోకరిల్లుతున్న నరేంద్ర మోడీ పిరికితనానికి నిదర్శనమని ట్రంప్ రష్యన్ ఇరాన్ ఆయిల్ కొనకుండా ఆంక్షలు విధించితే మారు మాట్లాడకుండా దుర్మార్గమని విమర్శించారు. ట్రంపు నా ఫ్రెండ్ అని మోడీ, మోడీ నా ఫ్రెండ్ అని ట్రంప్ మాట్లాడుతూనే భారత దేశ ప్రభుత్వం గానీ కార్మికకర్షకులను దెబ్బతీసే విధంగా పన్నులు వేస్తుంటే తేలు కుట్టిన దొంగలాగా మోడీ ఉండడం అంబానీ ఆధానీల వంటి కార్పొరేట్లకు మేలు చేయడం లాంటిదేనని కే నరేంద్ర విమర్శించారు. ఢిల్లీలో జరిగిన విద్యార్థి ఉద్యమ స్ఫూర్తితో (జెన్ జెడ్) సమస్యలు విద్య వైద్యం ప్రజలందరికీ అందాలనే, యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తానని చెప్పిన ఆరు గ్యారెంటఆరు,420 హామీలు, రెండు లక్షలకు పైగా ఉద్యోగాలు, మహిళలకు ఇస్తానన్న నెలకు 2500/-, కార్మిక కర్షకులను దెబ్బతీసే నాలుగు లేబర్ కోడ్స్ మరియు జీవి జి రామ్ జి బిల్ అమలు విషయంలోనూ మీనమేషాలు లెక్కిస్తూ కేంద్ర ప్రభుత్వానికి గానికి మనకి ఉంటున్న తెలంగాణ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను కూడగట్టి ఉద్యమాలు నిర్వహించడమే ఫైడల్ కాస్ట్రోకు ఇచ్చే నిజమైన నివాళి అని క్యూబా పట్ల అమెరికా సామ్రాజ్యవాదం సాగిస్తున్న ఆంక్షలు మరియు ఆ దేశంపై దాడులను ఖండించాలని కే నరేంద్ర పిలుపునిచ్చా. ఫైడల్ కాస్ట్రో చిత్రపటానికి హమాలీ యూనియన్ అధ్యక్షులు ఆర్ ఎల్ శ్రీరాములు పూలమాలవేసినారు. ఈ కార్యక్రమంలో మేకలతిరపయ్య, మంద శ్రీను, తొగరబాబు, రాబోతు రమేష్, తురక కోటయ్య, పేర్న.సాంబయ్య, తురక సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్ది రవీందర్ కుటుంబానికి ఆర్థిక సాయం- కాంగ్రెస్ నేత "చల్లా కృష్ణ "

**అక్షర కలం/ దానవాయిగూడెం:**



పాలేరు నియోజకవర్గ పరిధిలోని 59 డివిజన్ దానవాయిగూడెం కాలనీ కి చెందిన వెల్ది రవీందర్ ఇటీవల కాలంలో అకస్మాత్తుగా మరణించారు. విషయం తెలుసుకున్న రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు తుంబురు దయాకర్ రెడ్డి సలహామేరకు కాంగ్రెస్ పార్టీ ఖమ్మం టౌన్ జనరల్ సెక్రటరీ" చల్లా కృష్ణ " మృతుని కుటుంబాన్ని పరామర్శించి ,ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి మనోధైర్యం ని నింపారు, గురువారం"దశదిన కార్యక్రమానికి" తమ వంతు సహాయంగాలి చల్లా కృష్ణ 5,000/ రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేశారు. వారి కుటుంబానికి ఎల్లపుడూ కాంగ్రెస్ పార్టీ తరుపున అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో "చల్లా కృష్ణ" టీమ్ సభ్యులు బంధువులు పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగిందని పేర్కొన్నారు.

# జనాభా లెక్కలతోనే సరైన అభివృద్ధి.... - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....

**మెదక్, ఆగస్టు 13(అక్షం´ కలం):**

జనగణన 2027 సన్నాహకాల్లో భాగంగా జిల్లా జనాభా లెక్కల హ్యాండ్ బుక్ అత్యంత ప్రామాణికమైనదని కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి ఆర్డీవోలు, తాహాసిల్దార్లు, వివిధ శాఖల అధికారులతో జిల్లా జనాభా లెక్కల హ్యాండ్ బుక్ తయారీపై గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రణాళికాబద్ధమైన భవిష్యత్తు అభివృద్ధికి జనాభా లెక్కలు దోహదం చేస్తాయన్నారు . గ్రామాలు, పట్టణాల్లోని ప్రతి రంగం సమగ్ర సమాచారాన్ని క్షేత్రస్థాయిలో ధ్రువీకరించి తప్పులు లేకుండా నమోదు చేయాలని ఆదేశించారు. జనగణన 2027 సన్నాహకాల్లో మున్సిపల్, విద్య, వైద్య ఆరోగ్య, హౌసింగ్, ఆర్ అండ్ బీ వంటి వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు.గ్రామాలు , పట్టణాల వారీగా జనాభా వివరాలు నమోదు చేయడం.మౌలిక వసతులు, విద్య, వైద్యం పౌర సౌకర్యాల సమాచారం సేకరించడం.డిజిటల్ యాప్‌లు లేదా వెబ్ పోర్టల్స్ ద్వారా ఖచ్చితమైన డేటాను క్రోడీకరించడం. రెవెన్యూ గ్రామాల స్థాయిలో అధికారుల ద్వారా పర్యవేక్షణ జరపడం. చేయాలన్నారు. ఈ గూగుల్ మీట్ సమావేశం లో డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్, ఆర్డీవోలు, రమాదేవి, రామకృష్ణ, బవయ్య, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



# మోడికి ట్రంప్ ఫోబియా

**-కమ్యూనిస్టులతో మార్పు తథ్యం**

**-ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటాలు**

**- తప్పు చేయకపోతే జంకు ఎందుకు?**

**-సిపిఐ నేత కూనంనేని**

**అక్షర కలం/ ఖమ్మం ఉమ్మడి బ్యూరో :**

ఖమ్మం: సువిశాల భారతదేశానికి ప్రధాని అయిన నరేంద్రమోడి పిరికివాడిగా మారిపోయాడని, ఆయనకు ట్రంప్ ఫోబియా పట్టుకుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. 145 కోట్ల జనాభా గలిగిన దేశానికి ప్రధానిగా ఉన్న అల్పసంఖ్యాకులైన సంపన్నులు కార్పోరేట్ల కోసం మాత్రమే పనిచేస్తున్నారన్నారు. సిపిఐ జన చైతన్య యాత్రల ముగింపు సందర్భంగా గురువారం ఖమ్మం నగరంలో పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్రల అనంతరం ఖమ్మం జడ్పీ సెంటర్ నుంచి పాత బస్టాండ్, మయూరి సెంటర్ మీదుగా భక్తరామదాసు కళాక్షేత్రం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. వందలాది పార్టీ కార్యకర్తలు, కళాకారుల ప్రదర్శనతో వైరా రోడ్ అరుణావర్ణం పులుముకుంది. భక్తరామదాసు కళాక్షేత్రంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన నిర్వహించిన సభలో సాంబశివరావు మాట్లాడుతూ ప్రజలు అనుభవిస్తున్న హక్కులు, సంక్షేమ పథకాలు కమ్యూనిస్టు పోరాట ఫలితంగా వచ్చాయని, ఇప్పుడు దేశంలో మార్పు సైతం, కమ్యూనిస్టుల ద్వారానే సాధ్యమవుతుందని ఇది తథ్యమని అన్నారు. ఎన్నికలు ఆర్థిక వ్యవహారంతో ముడిపడి కోట్లు ఖర్చు చేస్తున్నవారు మాత్రమే విజయం సాధిస్తున్న ఈ రోజుల్లో కమ్యూనిస్టులు సీట్లు గెలవలేకపోవచ్చు కాని, గెలుపు ఓటములను, శాసించే శక్తి కమ్యూనిస్టులకు ఉందని సాంబశివరావు తెలిపారు. మోడి, అమిత్ షాలు తప్పు చేశామన్న భావనతో ఉన్నారని, అందుకే పార్లమెంట్ వచ్చేందుకు జంకుతున్నారన్నారు. మోడికి తిరోగమనం ప్రారంభమైందని, సబ్బండ వర్గాలు మోడి పాలనను వ్యతిరేకిస్తున్నాయన్నారు. ధర్మేంద్రప్రధానే రాజీనామాతో మోడి అహంకారం దిగిపోయిందని, యువత



ముఖ్యంగా జెనీ ఉద్యమం దేశవ్యాపితమైందని, బిజెపి అధికారం కోల్పోటమే ఇక మిగిలిందని కూనంనేని తెలిపారు. కమ్యూనిస్టులు ప్రపంచ వ్యాపితంగా పురోగమిస్తున్నారని, అందుకే అక్కడ ట్రంప్, ఇక్కడ మోడి బయటపడుతున్నారన్నారు. దేశాన్ని దోచుకుంటూ సంపదను, కార్పోరేట్లకు కట్టబెడుతున్న బిజెపి సర్కార్, ఇప్పుడు అయోధ్య రాముని సొమ్ముకు ఎసరు పెట్టిందని, బిజెపి దాని అనుబంధ సంస్థలు, దొంగల దండుల దేశంపై పడ్డారని, చీమల దండులా కదిలి దొంగల దండును తరిమి వేయాలని సాంబశివరావు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయమంటే కాంగ్రెస్ నేతలు బాధపడుతున్నారని, అయినా ప్రజల పక్షాన ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రశ్నిస్తూనే ఉంటామని కూనంనేని తెలిపారు. గెలుపు ఓటములు ఎన్నికల వరకే పరిమితమని, ఒకటి రెండు సీట్ల కోసం ప్రజా సమస్యల విషయంలో రాజీపడేది లేదని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాలో ఈ సారి పోటీ తథ్యమన్నారు.

**-హామీల అమలుకు పోరాటం-బాగం**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను, అమలు చేయడంలో తాత్సారం ప్రదర్శిస్తుందని, హామీలను విస్మరిస్తే ఆందోళన తప్పదని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. సన్నబియ్యం, ఉచిత బస్సు మినహా మిగిలిన హామీలలో ఏ ఒక్కటి సంపూర్ణంగా అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. సిపిఐ ప్రజాచైతన్య యాత్రతో హేమంతరావు మాట్లాడుతూ అప్పుల పేరుతో హామీలను అమలు చేయకపోతే ప్రజాగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు. బిఆర్ఎస్ డబుల్ బెడ్రూం ఇండ్ల మాదిరే కాంగ్రెస్ ఇందిరమ్మ ఇండ్ల విషయంలో రాజకీయ వివక్ష పాటిస్తుందని, జెండా కప్పుకుంటునే ఇండ్లు కేటాయిస్తామనటం సరికాదు. సీతారామ ప్రాజెక్టును ఎప్పటిలోగా పూర్తి చేస్తారో తెలియచేయాలని హేమంతరావు డిమాండ్ చేశారు. మోడి ప్రజా వ్యతిరేక విధానాల పైనా, రాష్ట్రంలో హామీల అమలు కోసం నిరంతర పోరాటం కొనసాగుతుందని హేమంతరావు స్పష్టం చేశారు. సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా తదితరులు ప్రసంగించగా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి ఆహ్వానితులను వేదికపైకి ఆహ్వానించారు. ఈ సభలో సిపిఐ నగర కార్యదర్శి షేక్ జానీమియా, రాష్ట్ర సమితి సభ్యులు ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, మహ్మద్ సలాం, బిజి క్లెమెంట్, అజ్మీరా రామమూర్తి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి, కళాకారులు సతీష్ బృందం అలపించిన గేయాలు సభికులను ఆకట్టుకున్నాయి.

# విద్యార్థుల విద్య, భోజన, వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలి...

**గన్నెబోయినగుంపు పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు....**

**అక్షర కలం/ పినపాక.**

విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం, మెరుగైన వసతులు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగంలో అనేక సంస్కరణలు చేపడుతోందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మణుగూరు మండలం కట్టు మల్లారం గ్రామ పంచాయతీ పరిధిలోని గన్నెబోయినగుంపు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను గురువారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, భోజనం, మౌలిక వసతులను పరిశీలించారు. విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడిన ఎమ్మెల్యే.. వారి చదువు ఎలా సాగుతోంది, ఉపాధ్యాయులు అందిస్తున్న బోధన ఎలా ఉంది, పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అనే విషయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, మెనూ, పరిశుభ్రత తదితర అంశాలపై ఉపాధ్యాయులు, సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం



వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలు,గురుకులాలు, హాస్టళ్లలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు,అవసరమైన భవనాలు నిర్మించడం,నాణ్యమైన భోజనం అందించడం,విద్యార్థులకు అనుకూలమైన విద్యా వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం, మంచి మెనూ అమలు చేయడం, పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం,అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచడం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉపాధ్యాయులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. పాఠశాలకు అవసరమైన వసతులు,భవనాలు, మరమ్మతులు, ఇతర అభివృద్ధి పనులు లేదా బిల్లులకు సంబంధించిన సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి నేరుగా తీసుకురావాలని ఉపాధ్యాయులు, సిబ్బందికి సూచించారు. పినపాక నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సమస్యలను తెలుసుకునేందుకు ఆకస్మిక తనిఖీలు కొనసాగిస్తామని, విద్యార్థులు మరియు ఉపాధ్యా యులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, మండల ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు.... - ఘనంగా 80 స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించాలి.... - మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....

**మెదక్, ఆగస్టు 13(అక్షర కలం):**

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఆగస్టు 15, 2026న మెదక్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. ఆగస్టు 15న ఉదయం 9:30 గంటలకు జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ప్రాంగణంలో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర మంత్రిత్వ శాఖల మంత్రివర్యులు శ్రీ. డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించి, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారని కలెక్టర్ వెల్లడించారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా, ఘనంగా



నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలను ప్రతిబింబించేలా ఏర్పాట్లు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, సాధించిన పురోగతిని సమగ్రంగా తెలిపేలా ముఖ్య అతిథి ప్రసంగం నివేదిక తయారు చేస్తున్నట్టు చెప్పారు. ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర్య సమరయోధులు, అధికారులు, విద్యార్థులు, యువత మరియు జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# కబ్జాకోరుల నుండి సిద్దిపేట ను రక్షించాలి అభివృద్ధి, సుందరికరణ ముసుగులో చెరువుల కబ్జాలు

**హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలిసిన ఏఎంసి చైర్మన్లు దేవులపల్లి యాదగిరి, మీసం మహేందర్ యాదవ్**

**అక్షర కలం సిద్దిపేట ఆగష్టు 13:**

గత 10 ఏండ్ల లో సిద్దిపేట పట్టణంలో వున్నా చెరువులు, కుంటలు కబ్జాలకు గురికావడం జరిగిందనీ వాటిని రక్షించాల్సిందిగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ గారిని హైదరాబాద్ లోని వారి కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేసినట్లు చిన్నకోడూరు, నంగునూర్ మండలాల



మార్కెట్ కమిటీ చైర్మన్ లు దేవులపల్లి యాదగిరి, మీసం మహేందర్ యాదవ్ లు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం,సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో కబ్జా కోరుల నుండి చెరువులు, కుంటలు రక్షించి భావితరాలకు మంచి పర్యావరణన్ని అందించలనే లక్ష్యం తో ప్రతిష్టత్మకంగా చెపట్టిన హైడ్రా అనే ఒక వింగ్ ను ఏర్పాటు చేసి దానికి రంగనాథ్ లాంటి డైనమిక్ పోలీస్ కమిషనర్ ను నియమించడం చాలా శుభ పరిణామం అన్నారు.సిద్దిపేట పట్టణం లోని కోమటి చెర్వు, కోమటి చెరువు పెద్ద కాలువ,కప్పల కుంట,ఎర్రకుంటమచ్చా వాణికుంట, చింతల చెరువు,నర్సపూర్, చెరువు లనుమాజీ మంత్రి హరీష్ రావు, అండదండలతో వారి అనుచరులు యాదేచ్ఛగా కబ్జాలు పెట్టి కోట్లరూపాయలను దండుకున్నారని పేర్కొన్నారు.మండల కేంద్రాలతో పాటు గ్రామాలలో సైతం చెరువులు కుడిపి,కబ్జాపెట్టి అమ్ముకున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు.కబ్జాలకు గురైన చెరువులు కాపాడుతూ, భవిశ్యత్తులో మళ్ళీ కబ్జాలు కాకుండా కాపాడాలని ఇందుకు ప్రజలు, అందరు ఈ మంచి పనికి అండగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో పొన్నాల రాజేష్, హరిబాబు, బ్రహ్మాచారి లు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955